అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 09 మే 2022



ఈతకెళ్లి బాలుడు మృతి



నవ తెలంగాణ - అడ్డగుడూర్

ఈతకెళ్లి బాలుడు మృతిచెందిన సంఘటన సోమవారం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో జరిగింది.. వివరాలోకి వెళ్లితే గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ... సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కి చెందిన చెన్నబోయిన వీరయ్య - మంజుల ఏకైక కుమారుడు బన్నీ (10) తన బందువు మామ ఇంటికి జానకిపురం వచ్చారు. ఐదుగురు పిల్లలతో కలసి చెరువు వద్దకు ఈతకు వెళ్లారు. బన్నీ ప్రమాదవశాత్తు మృతిచెందాడు. మృత్యువాత పడటంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.వారిని చూసి గ్రామ ప్రజలను కంటతడి పెట్టారు.

అమెరికాటెక్సాస్ కాల్పుల్లో నేరేడుచర్ల యువతి మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



అమెరికాలోని టెక్సాస్‌లో శనివారం జరిగిన కాల్పుల్లో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని పాత నేరేడుచర్లకు చెందిన తాటికొండ ఐశ్వర్య (27) మృతి చెందారు.ఐశ్వర్య తండ్రి తాటికొండ నర్సిరెడ్డి రంగారెడ్డి జిల్లా జడ్జిగా పనిచేస్తున్నారు.నేరేడుచర్ల మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తాటికొండ రామనర్సింహారెడ్డి మనమరాలు.ఈమె అమెరికాలోని పర్ఫెక్ట్ జనరల్‌లో ప్రాజెక్టు మేనేజర్‌గా పని చేస్తున్నారు.ఐశ్వర్య మృతితో పాత నేరేడుచర్లలో విషాదఛాయలు అలుముకున్నాయి.



రైతుల పడిగాపులు

రైతులు రాత్రి అనకా పగలనకా ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నలకు పండిన పంటను మార్కెట్లో విక్రయించాలంటే సమయానికి కొనుగోలు చేయకపోవడంతో దాన్యం రాశుల వద్ద రాత్రిళ్లు పగలు పడిగాపులు కాస్తూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- తేమ పేరుతో రైతుల నిలువు దోపిడీ
- తడిసి ముద్దవుతున్న వడ్లు
- క్వింటాకు నాలుగు కిలోలు ఇస్తేనే దిగుమతి
- టార్గెట్ అయిపోయిందంటున్న మిల్లర్లు
- నెల గడిచినా కొనుగోలు చేయని అధికారులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురవడంతో భూగర్భ జలాలు పెరగడంతో బోరు బావుల కింద ప్రాజెక్టుల కింద రైతులు వరి సాగు చేశారు ఈ ఏడు కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు యాసంగి సాగులో మిర్చి, జొన్న, వేరుశనగ పంటల తో పాటు వరి పంటను 6744 ఎకరాల్లో పంట సాగు చేశారు. పంట దిగుబడి రావడంతో దీనికి తోడు ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర క్వింటాల్‌కు 2060 నుంచి 2040 మద్దతు ధర ప్రకటించడంతో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కొండమల్లేపల్లి మండలంలో పెండ్లిపాకుల, చింతకుంట్ల ఎక్స్ రోడ్డు, కొండమల్లేపల్లి, సిపి పల్లి గ్రామాలలో మొత్తం నాలుగు ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేశారు. దిగుబడి వచ్చిన ధాన్యాన్ని రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందెందుకోసం ఐకెపి కేంద్రాలకు అధిక మొత్తంలో ధాన్యం విక్రయానికి తీసుకురాగా తేమ, తాలు పేరుతో ట్రాన్స్‌పోర్ట్ లారీల కొరతతో తూకం వేయకపోవడంతో తూకం వేసిన ధాన్యం రైస్ మిల్లులకు పంపించగా మిల్లర్లు తేమశాతం ఎక్కువ ఉందని బియ్యానికి 68శాతం రావాల్సిన అవుటను 59 నుంచి 60 శాతం మాత్రమే వస్తుందని కొర్రీలు పెడుతూ క్వింటాలకు అదనంగా నాలుగు కిలోల ధాన్యాన్ని కటింగ్ ఇస్తానే ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటాము లేదంటే చేసుకోమని మిల్లర్లకు ఇచ్చిన టార్గెట్ పూర్తి అయిందని చెబుతూ ధాన్యం దిగుమతి చేసుకోకుండా రోడ్ల మీదనే లారీలను రోజుల తరబడి ఉంచుతూ మిల్లర్లు రైతుల ధాన్యాన్ని దోచుకుంటూ రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. ఒక్కో లారీ దిగుమతి కావాలంటే నాలుగు నుంచి ఐదు రోజుల సమయం పడుతుండడంతో లారీ ఓనర్లు క్వింటాల్‌కు రెండు రూపాయలు వెయిటింగ్ చార్జ్ ఇవ్వాలని రైతులను ఒత్తిడి చేస్తున్నారు. లేదంటే లారీలను కేంద్రాలకు పంపమని అంటున్నారు. ఇటు లారీల కొరతతో అటు ధాన్యం తేమశాతం పేరుతో అధికారులు కొనుగోలు సక్రమంగా జరపకపోవడంతో తీసుకొచ్చి ధాన్యం వర్షాలకు తడుస్తూ ఎండుతూ నెల రోజులు దాటిన కొనుగోలు చేయకపోవడంతో రైతులు వడ్లను ఆరబోస్తూ వరకు వ డా లం లేక ధాన్యం రాశుల వద్ద రైతులు పగలు రాత్రి పడిగాపులు కాస్తు కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. గత పది రోజులుగా అకాల వర్షాలు కురుస్తుండడంతో తెచ్చిన ధాన్యం ఐకెపి కేంద్రాల్లో పడాలు లేకపోవడంతో తడిసి ముద్దయితు వడ్లు ముక్క పాయ పడుతూ మొలకలు వస్తున్నాయి. కొనుగోలు ప్రారంభించి నెల రోజులు గడిచిన నేటికి అధికారులు 30 శాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు ఇంకా 70శాతం ధాన్యం కొనుగోలు చేయవలసి ఉంది. రైతుల అవస్థలు పట్టించుకునే వారు లేకపోవడంతో తెచ్చిన ధాన్యం తూకం వేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు వెంటనే ఉన్నత అధికారులు చొరవ తీసుకొని పేచీలు లేకుండా వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

నెల దాటినా వడ్లు కాంట వేయడం లేదు

రైతు కోడావత్ రామారావు పీలియా తండ

నేను పెండ్లిపాకల ఐకెపి కొనుగోలు కేంద్రానికి వడ్లు తీసుకువచ్చి నెల రోజులు అయింది అయినా అధికారులు ఇక్కడ తెచ్చిన ధాన్యాన్ని పట్టించుకోవడం లేదు. తేమ ఎక్కువ ఉందని తాలు ఉందని చెబుతున్నారు తప్ప ఒక్క అధికారి కూడా వచ్చి వడ్లను పరిశీలించడం లేదు. వందల మంది రైతులకు ఒక్క తుర్పాల మిషన్ మాత్రమే ఉంది. మరికొన్ని వడ్లు తూర్పాల పట్టే మిషన్లను ఏర్పాటు చేయాలి. గోనెసంచులకు పెళ్లి పాకల రైతు వేదికకు పోవాల్సి వస్తుంది. రైతులను ఇబ్బంది పెట్టకుండా అధికారులు వెంటనే వడ్లను కొనుగోలు చేయాలి. ఇక్కడ కొనుగోలు చేసిన వడ్లకు మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా చూడాలి.

ఈ ఎంకల తొంగి చూస్తలేరు

రైతు వంపు వెంకయ్య చింతకుంట్ల



పెండ్లిపాకల వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి నేను వడ్లు తీసుకువచ్చి 20 రోజులు అయింది. ఇటువైపు ఎవ్వరు వచ్చి వడ్లను చూడడం లేదు. వచ్చిన వడ్లను కొనుగోలు చేయడం లేదు. దీంతో మేము రాత్రి, పగలు కాపలా ఉండలేకపోతున్నాం. గత పది రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో ఒడ్లు ఆరక ముక్కపాయ వచ్చి మొలకలు వచ్చే తట్టుంది దీంతో రైతులం నష్టపోయే ప్రమాదం ఉంది. వెంటనే అధికారులు వడ్లను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

లారీల ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బందిగా ఉంది

రైతు సహకార సంఘం

సీఈవో పల్ల తిరుపతిరెడ్డి



తూకం వేసిన ధాన్యాన్ని మిల్లుల వద్దకు పంపిస్తే రైస్ మిల్లర్లు తేమ పేరుతో కొర్రీలు పెడుతూ సరైన సమయంలో ధాన్యం బస్తాలను దిగుమతి చేసుకోక పోవడంతో లారీలోని ధాన్యం దిగుమతి కావాలంటే మూడు నుంచి నాలుగు ఐదు రోజుల సమయం పడుతుంది. ఉన్నతాధికారులు మరికొన్ని లారీలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. నేటి వరకు 30 వేల క్వింటాళ్ల వరిధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. లారీల ట్రాన్స్‌పోర్ట్ సరైన సమయంలో కేంద్రాలకు వస్తే వీలైనంత త్వరలో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం.

కాంగ్రెస్,బీజేపీలు అధికారంలోకి వస్తే ఢిల్లీ నుండి పాలన

- బండి సంజయ్ తీరు గురివింద గింజ సామెత
- కర్నాటక లో లౌకిక శక్తులు విజయం సాధించాలన్నదే నా కోరిక
- విలేకరులతో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చిట్ చాట్



నవతెలంగాణ- నల్లగొండ

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు అధికారం లోకి వస్తే పాలన అంత ఢిల్లీ నుండి జరుగుతుందని వాళ్ల పార్టీ కార్యవర్గం వేయాలన్న ఢీల్లీ వాళ్ళు నిర్ణయించాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో చీట్ చాట్ నిర్వహించారు. బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ నాపైన ,అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పైన చేసిన వాక్యాలు అర్థరహితం అని పేర్కొన్నారు. శాసన మండలి చైర్మెన్ పదవిని ధర్మబద్ధంగా నిర్వహిస్తున్నానని తెలిపారు. రాజ్యాంగ చట్టాలను అనుసరిస్తూ ,న్యాయ బద్దంగా చైర్మెన్, స్పీకర్ స్థానాలకు న్యాయం చేస్తున్నామని అన్నారు. బండి సంజయ్ తీరు చూస్తే గురివింద గింజ సామెత గుర్తు వస్తుందని తెలిపారు. తన గురించి మాట్లాడే నైతిక హక్కు బండి సంజయ్ కు లేదన్నారు. గవర్నర్ పదవి కూడా నాన్ పొలిటికల్ గవర్నర్ పదవీ లో ఉన్నవాళ్ల రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలి కానీ మన రాష్ట్రం సహా చాలా రాష్ట్రాల్లో గవర్నర్లు పొలిటికల్ గా వ్యవహరిస్తున్నారని దుయబట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారనిఅన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందారని అన్నారు. ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడంలో కేంద్ర ప్రభుత్వం ,ప్రధాని మోడీ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజాసమస్యలపై మాట్లాడకుండా నిత్యం ప్రజల నడుమ విద్వేషాలు పెంచుతూ రాజకీయంగా లబ్ది పొందాలని బీజేపీ పార్టీ నేతలు చూస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నాడనిప్రియాంకా గాంధీ వచ్చినా, రాహుల్ గాంధీ వచ్చినా పార్టీ నేతలను ఏకం చేయడానికే, ప్రజలకు ఓరిగేది ఏమిలేదనారు. కాంగ్రెస్ ,బీజేపీ పార్టీలు అధికారంలోకి వచ్చే పరిస్థితి అస్సలు లేదని జోస్యం చెప్పారు. తక్కెడలో కప్పల లాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఉందన్నారు. ప్రధాని మోదీ తన స్థాయిని మరిచి కర్నాటక ఎన్నికల్లో మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఎన్నికల సభలో ప్రధాని మత నినాదాలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కర్నాటకలో లౌకిక శక్తులు విజయం సాధించాలన్నదే తన కోరిక అన్నారు.

గుమ్మి దమయంతి మృతి పట్ల చెరుపల్లి సంతాపం

నవతెలంగాణ- చిట్యాలటౌన్



చిట్యాల మాజీ ఉపసర్పంచ్ గుమ్మి బుచ్చి రెడ్డి సతీమణి దమయంతమ్మ(98)మృతి పట్ల సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సంతాపం ప్రకటించారు. ఆమె మరణ వార్త తెలిసి ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి సోమవారం చిట్యాలలో దమయంతమ్మ భౌతికకాయాన్ని సందర్శిం పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల గ్రామంలో గుమ్మి దమయంతమ్మ ,బుచ్చిరెడ్డి దంపతులు చేసిన సేవలను గుర్తు చేశారు. వారితోపాటు వారి కుమారులు వెంకట పాపిరెడ్డి, రాంరెడ్డి లు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంతో సంతోషదాయకని కొనియాడారు. ఈ సందర్భంగా దమయంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మండల నాయకులు నారబోయన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, ఐతరాజు యాదయ్యరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శినారి

ఐలయ్య

నవతెలంగాణ -చిట్యాల




ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం ఉరుమడ్ల, తాళ్ల వెల్లంల గ్రామాలలో పనిచేసే ఉపాధి కూలీల వద్దకు సోమవారం నాడు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల పనులను అధికారులు సరైన రీతిలో పర్యవేక్షించకపోవడం వల్ల సమస్యలు పేరుకుపోయాయని , గతంలో ప్లేసిప్పులు ,మస్టర్స్ ఇచ్చేవారని ,ప్రస్తుతం అవి ఇవ్వకపోవడంతోపాటు 20 మందికి ఒక మేటు ఉండే సౌకర్యాన్ని తీసివేయడం వల్ల కూలీల సమస్యలను పేరుకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మే నెలలో ఉపాధి పనులకు కొలతలు తీసివేయాలని కోరారు. వ్యవసాయంలో యంత్రాలు రావడం వలన కూలీలకు పనులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు వారానికి ఒకసారి బిల్లులు ఇవ్వాలని నిబంధన ఉన్నా, ఐదు,ఆరు వారాలకు పైగా బిల్లులు ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కూలీలు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు ఇవ్వకపోతే ఆందోళనలు ఉధృతంగా చేయవలసి వస్తుందని ఐలయ్య హెచ్చరించారు .అనంతరం అనంతరం ఉరుమడ్ల, తాళ్ళవెల్లంల గ్రామాలలో ఉపాధి హామీ కూలీల గ్రామ కమిటీ లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ వివిధ ప్రజాసంఘాల నాయకులు ఐతరాజు నరసింహ, గోపగోని కవిత, బత్తుల పద్మ ,జనగాం శారద, కొమ్మగొని సరిత ,నల్లబెల్లి రేణుక, అరుణ ,యాదయ్య, వెంకన్న రమేష్ పాల్గొన్నారు.

మద్యం ధరలు తగ్గలే..!

- దోచుకుంటున్న మద్యం సిండికేట్ వ్యాపారులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల కింద మద్యం ధరలు తగ్గిస్తూ తగ్గించిన రేట్లు ప్రకటించినప్పటికీ హుజూర్‌నగర్‌లో మాత్రం యథావిధిగా పాతధరలతో మద్యం అమ్ముతూ మద్యం సిండికేట్ వ్యాపారులు మద్యం ప్రియులను నిలు వునా దోచుకుంటున్నారు.ధరలు పెరిగిన సమయంలో వెంటనే పెరిగిన ధరలు అమలు చేసే ఈ మద్యం వ్యాపారులు ధరలు తగ్గి రెండు మూడు రోజులు గడుస్తున్నప్పటికీ పాత ధరలకే మద్యం విక్రయిస్తూ మద్యం ప్రియుల నుండి అధిక ధరలు వసూలుచేస్తున్నారు.ధరలు ఎందుకు తగ్గించడం లేదని ప్రశ్నిస్తే కొత్త ఎమ్మార్పీ రాలేదని కుంటి సాకులు చెప్తున్నారు ధరలు పెరిగినప్పుడు ఎమ్మార్పీ రేట్లు రాకపోయినప్పటికీ పెరిగిన ధరలకే మద్యం విక్రయిస్తున్న సందర్భాలు ఉన్నాయి.క్వార్టర్‌కు రూ. 10, ఫుల్ బాటిల్ కు 40 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం తగ్గిస్తున్నట్లు ప్రకటించి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ అమలు కావడం లేదు.ఇక్కడ మద్యం వ్యాపారులు కల్తీ మద్యాన్ని కూడా అమ్మిన సంఘటనలు గతంలో ఉన్నాయి.తరచు ఎక్సైజ్ శాఖ తనిఖీలు నిర్వహించకపోవడంతో వీరు వీరు ఇష్టారాజ్యంగా మద్యాన్ని అమ్ముకుంటూ ప్రజలను దోచుకుంటున్నారు.ఒకవైపు కొంతమంది రాజకీయ పక్షాలు, నాయకుల మద్దతు,మరోవైపు ఎక్సైజ్ అధికారులు మద్దతు ఉండడంతో ప్రభుత్వం నిబంధనలు కాకుండా తమ నిబంధన అమలు చేసుకుంటూ మద్యం ప్రియులను దోచుకోవడమే ఏకైక నిబంధనగా వీరు వ్యవహరిస్తున్నారు.మద్యం వ్యాపారులు అక్రమ పద్ధతుల ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తుండగా మద్యంప్రియులు మాత్రం ఉన్న ఆస్తులు నమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికైనా ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రభుత్వం నిబంధన ప్రకారం మద్యం అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధిక ధరలకు మద్య అమ్మే దుకాణాలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని మద్యంప్రియులు కోరుతున్నారు.





కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-త్రిపురారం

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 79 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల కోసం సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ అండగా ఉంటున్నారన్నారు..ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు,జెడ్పీటీసీ భారతి, ఎంపీపీ పాండమ్మ,తహసీల్దార్ ప్రమీల, మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, టీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు బహునుతల నరేందర్, మాజీ ఎంపీపీ దూళిపాలరామచంద్రయ్య, జిల్లా దళిత బంధు డైరెక్టర్ మదుపు వెంకటేశ్వర్లు, మండల ప్రధానకార్యదర్శి వెంకటాచారి, సర్పంచులు అనుముల శ్రీనివాసరెడ్డి,కలగానిశ్రవణ్, కలకొండ వెంకటమ్మ పాల్తి శ్రీను, సైదయ్య, ధనావత్ బుజ్జిజయరాంనాయక్,దాసరి అడవయ్య,మద్దూరి శ్రీను, జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి, రేపూరు వెన్నెల, ఎంపీటీసీలు అంబటి రాము, రవి, మార్కెట్ డైరెక్టర్లు దైద రవి,తిక్కనపోయిన నాగరాజు, మహిళా మండల అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి, వెంకటేష్, బైరం కృష్ణ,జంగలి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఎస్సైగా సురేష్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ నూతన ఎస్ఐగా వి.సురేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నందికొండలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.అసాంఘిక కార్యకలాపాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఎస్ఐగా పనిచేసిన రాంబాబు డీసీఆర్‌బీ నల్లగొండకు బదిలీ అయ్యారు.

కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం అవసరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



న్యాయస్థానంలో కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం ఎంతైనా అవసరమని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు.సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో జరిగిన పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం జూనియర్ సివిల్ కోర్టులో ఎనిమిది వేలకు పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు.ఆ పెండింగ్ కేసులను తగ్గించడానికి న్యాయవాదులు సహకరించాలన్నారు. చట్ట పరిధిలో తాను కూడా న్యాయవాదులకు సహకరిస్తానన్నారు సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ న్యాయ పీఠానికి న్యాయవాదుల సంఘానికి మధ్య సత్సంబంధాలు ఉండాలన్నారు. అప్పుడే న్యాయస్థానంలో కార్యకలాపాలు సక్రమంగా జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులను న్యాయవాదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల రామిరెడ్డి,జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు వీజీకే.మూర్తి, కాలువ శ్రీనివాసరావు, చల్లా కృష్ణయ్య, నట్టె సత్యనారాయణ, మాధవరెడ్డి, అంజయ్య, రమణారెడ్డి,సీహెచ్.యాదగిరి,నాగార్జున, క్రాంతికుమార్, సురేష్, కె.రమాదేవి, జక్కుల వీరయ్య, సుంకర ప్రదీప్తి, చంద్రయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలి



నవతెలంగాణ-మునగాల

అర్హులైన ప్రతి గీత కార్మికునికి సభ్యత్వం,లైసెన్స్‌లు, గుర్తింపుకార్డులు ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మునగాలలో గీత కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా తాటి చెట్లు ఎక్కుతున్న గీత కార్మికులకు వెంటనే టీఎఫ్‌టీ లైసెన్సులు, గుర్తింపుకార్డులివ్వాలని కోరారు.గుర్తింపు కార్డుల ద్వారానే ప్రభుత్వం గీత కార్మికులకు సంక్షేమపథకాలు వర్తించే అవకాశం వుందన్నారు.50 ఏండ్లు నిండిన ప్రతిగీత కార్మికునికి వృద్ధాప్య పెన్షన్ వస్తుందని చెప్పారు. ప్రమాదశావత్తు తాటి చెట్టు పైనుండి పడి గాయపడిన మృతి చెందిన సభ్యత్వాలు, లైసెన్సులు ఉంటేనే సంక్షేమ పథకాలు వస్తాయని గుర్తుచేశారు.గీతవృత్తి చాలా ప్రమాదకరమైందని తెలిపారు.గీత కార్మికులు చాలా జాగ్రత్తతో తాడిచెట్లు ఎక్కాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో టాడి టాపింగ్ టెస్టులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది ఎండి సలీం,నాగరాజు,కల్లు గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు మామిడి శ్రీను మండల కార్యదర్శి కాసాని వీరస్వామి,నారగాని వెంకన్నకొండ రామాంజి, మామిడి గురునాథం, బత్తిని రామ కృష్ణ, నారగానిరాంబాబు, మండల శేషు, నారగాని గోపి, మండవ రాంబాబు, మామిడి చెర్రీ, వెంకన్నగౌడ్, కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జనగణనలో కుల గణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

జనగణనలో కుల గణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు కోరారు.కుల గణంకాలపై పాట్నా హైకోర్టు స్టే ఇచ్చిన సందర్భంగా తిరుమలగిరి పట్టణంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో మాట్లాడారు.2021 సంవత్సరంలో జరపాల్సిన వెనకబడిన కులాల జనాభా లెక్కల సేకరణలో భాగంగా దేశంలో కరోనా కారణంగా పలు దఫాలుగా, కేంద్రం వాయిదాలు వేసుకుంటూ ఆయా రాష్ట్రాలకు గణంకాలు సేకరించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగిందన్నారు.దానిలో భాగంగానే మొట్టమొదటిసారిగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ప్రతిపక్ష నాయకులతో కలిసి ప్రధానమంత్రిని కులగణాంకాలు సేకరించాలని ఓబీసీ సంఘాలను కలుపుకొని ప్రధానమంత్రిని కలిశారన్నారు.మొట్ట మొదటిసారిగా బీహార్ ముఖ్యమంత్రి తొలిసారిగా బీసీ కుల గణన చేయడానికి నిర్ణయం తీసుకున్నారన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమసంఘం నాయకులు మడిపల్లి అశోక్‌గౌడ్, తాళ్లపల్లి లింగయ్యగౌడ్, షీలా ఉపేందర్‌గౌడ్, వంగరి బ్రహ్మం, తరుణ్‌చారి, తరుణ్‌యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నాంపల్లి



తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు సోమవారం మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేకూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ తమకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వీఓఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు ఎస్‌కె.సైదాభేగం, నాంపల్లిరోజారాణి, వెంకటమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
మంగళవారం 09 మే 2023

పల్లె రవికుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం మేటిచందాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందుర్తి గ్రామంలో ఆదివారం రాత్రి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ ఉద్యమకారుడు,రాష్ట్ర జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు,తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్‌కు ఎంపీటీసీ ఊరుపక్క సరిత నగేష్ ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్,చెరుకు లింగంగౌడ్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,గీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పలువురికి నివాళులర్పించిన శాసనమండలి చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గగ్గినెపల్లి సైది రెడ్డి మృతిచెందగా శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా పట్టణానికి చెందిన గుమ్మి దమయంతమ్మ మరణించగా ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య ,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు ,స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.





ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రంలోని పేద ప్రజలు ఆపత్కాలంలో ఉన్నపుడు ఆదుకునే ఆపద్బాంధవుడు సీఎం కెసిఆర్ అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొనియాడారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది లబ్దిదారులకు రూ.12 లక్షల 50 వేల రూపాయిల సిఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు విలువిచ్చి వారి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రాణపాయ స్థితిలో ఉండి వైద్య ఖర్చులు చెల్లించలేని పరిస్థితుల్లో పేద ప్రజల కోసం అండగా నిలుస్తానని పేర్కొన్నారు.

మిని స్టేడియం ను పరిశీలించిన చిరుమర్తి

నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్నింగ్ చేస్తున్న వారినీ ఆప్యాయంగా పలకరించి వారితో ముచ్చటించారు. స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పిల్లలకు క్రీడ సామగ్రి ఇప్పిస్తానన్నారు. ఇండోర్ స్టేడియంలో పైకప్పు రేకులు ఊడిపోవడంతో కొత్తవి ఏర్పాటు చేస్తానన్నారు. వాకింగ్ ట్రాక్ కు మట్టి పోపిస్తానన్నారు. పట్టణంలోని పలు వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.



జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణ కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్ చదవడానికి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ డిమాండ్ చేశారు .గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం స్థలం సేకరించారని తెలిపారు. చెరుపల్లి సీతారాములు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కళాశాల ఏర్పాటు కోసం కమిటీ కూడా ఏర్పాటు చేసి కొంత ప్రయత్నం జరిగిందన్నారు.కానీ ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు సంబంధించి ఎటువంటి పనులు గాని చేయలేదన్నారు. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐగా గతంలో అనేకసార్లు ఆందోళన నిర్వహించడం జరిగింది. దాని ఫలితంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని కానీ ఇప్పుడు దానికి సంబంధించి మాట్లాడకపోవడం సరైనది కాదన్నారు వెంటనే ఎమ్మెల్యే స్పందించి చిట్యాల లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకులాలు ఏర్పాటు చేసి చిట్యాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ నాయకులు జిట్ట సురేష్ కూరాకుల బాలు జిట్ట గణేష్ ,బొలుగురి శ్యామ్ ,బరాల చరణ్ తదితరులు ఉన్నారు.



ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

నవతెలంగాణ-కేతపల్లి

ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు వెంటనే తరలించాలని జిల్లా వ్యవసాయ అధికారి , మండల ప్రత్యేక అధికారి వై సుచరిత అన్నారు. .మండల పరిధిలోని యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తహశీల్దార్, వ్యవసాయ శాఖ, పిఎసిఎస్ ఐకెపి సిబ్బందితో కలిసి పరిశీలించారు. రైతులతో ధాన్యం కొనుగోలు జరుగుతున్నవిధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులు తప్పనిసరిగా తమ ధాన్యాన్ని తాళు గింజలు లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే మిల్లులకు పంపించవలసిందిగా తెలిపారు. ఒకవేళ లారీల సమస్య ఉన్నట్లయితే ట్రాక్టర్ల ద్వారా కూడా కొన్న ధాన్యాన్ని మిల్లులకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం, ఏఇఓ లు బాలరాజు వీరేష్ ఉమేష్ పాల్గొన్నారు.



పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా కల్యాణలక్ష్మీ

నవతెలంగాణ-చింతపల్లి

పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా కల్యాణ లక్ష్మీ పథకం అని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలానికి 10మందికి రూ.10లక్షల విలువైన కల్యాణలక్ష్మీ చెక్కులు, చీరలను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మీ పేదలకు వరంలాంటిదన్నారు.సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల పితామహుండని కొనియాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు.. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి,ఎంపీపీ కొండూరు భవాని పవన్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,రైతుబంధుమండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కొండల్‌నాయక్,మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, బీఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్, కొండూరు శ్రీనివాస్, కాయితి బచ్చిరెడ్డి, బాదేపల్లి నీరంజన్,యం.డి.ఖాలేద్, పురుషోత్తంరెడ్డి,తహసీల్దార్ విశాలాక్ష్మి, పాల్గొన్నారు.

చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడాపోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించు చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని తన ఛాంబర్ లో చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా స్థాయి లో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మొట్టమొదటి సారిగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి లో క్రిడాకారులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ నెల 15 నుండి పురుషులు,మహిళలకు నిర్వహించే ఈ క్రీడా పోటిలను విజయవంతం చేసేందుకు జిల్లా, మండల స్థాయి ఏర్పాటు చేసిన కమిటీలు అన్నీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 15 నుండి 17వ తేది వరకు మండల స్థాయి పోటీలు, ఈ నెల 22 నుండి 24 వ తేది వరకు జిల్లా స్థాయి పోటీలు, ఈ నెల 28 నుండి 31 వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయి లో ఖోఖో, అథ్లెటిక్స్, వాలిబాల్ కబడ్డీ,పుట్ బాల్ 5 క్రీడలలో, జిల్లా స్థాయిలో ఖోఖో, అథ్లెటిక్స్, వాలిబాల్ కబడ్డీ,పుట్ బాల్ ,బ్యాడ్మింటన్,బాస్కెట్ బాల్,బాక్సింగ్,హ్యాండ్ బాల్,స్విమ్మింగ్,రెజ్లింగ్ వంటి11 క్రీడలలో, రాష్ట్ర స్థాయిలో18 క్రీడలకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయి కమిటీ లో చైర్మన్ గా ఎంపీపీ సభ్యులు గా జడ్పిటిసి, తహశీల్దార్,ఎంఈ ఓ, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్,పిడి, పిఈటి లు, సభ్యులుగా, ఎంపిడి ఓ లు కన్వీనర్ గా ఉంటారని తెలిపారు.జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా, జిల్లా ఎస్పి, వైస్‌చైర్మెన్ గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కో వైస్ చైర్మెన్ గా, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ కన్వీనర్ గా, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు,కార్యదర్శి గా జిల్లా విద్యాధికారి, పరిశ్రమల శాఖ జి.యం, మున్సిపల్ కమిషనర్,జడ్పి సిఈఓ, గృహ నిర్మాణ శాఖ పిడి, డిపిఆర్ఓ సభ్యులుగా ఉంటారని తెలిపారు. మండల స్థాయిలో క్రీడాకారులను గుర్తించి గెలుపొందిన వారిని జిల్లాస్థాయికి పంపించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆడి గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆడి గెలుపొందిన వారిని వ్యక్తిగత , జట్టు గా పరిగణించి బంగారు , రజత, కాంస్య మూడు పతకాలు, నగదు బహుమతులను ప్రదానం చేస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి మండలం లోని అధికారులకు అవగాహన కలిగించేలా ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి వివరించాలని జడ్పి సిఈఓ కు సూచించారు.ఈ సమావేశం లో జడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పరిశ్రమల శాఖ జియం. కోటేశ్వర్ రావు,డిపిఆర్ఓ. శ్రీనివాస్,గృహ నిర్మాణ శాఖ పిడి.రాజ్ కుమార్, జిల్లా యువజన,క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలి

- పంచాయతీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండ

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ కు పిఆర్సి సిఫార్సులకు అనుగుణంగా జీవో నెంబర్ 60 ప్రకారం 19 కనీస వేతనం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం మంచినీరు, వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసూలు తదితర పనులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను తక్కువ వేతనాలతో పని చేయించడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో పిఆర్సి ప్రకారం అందరికీ వేతనాలు పెంచిన ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం పోరాడిన తర్వాత వెయ్యి రూపాయలు పెంచడం న్యాయమని ప్రశ్నించాడు. నల్గొండ జిల్లాలో అనేక పంచాయతీలలో నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా కార్మికులను పస్తులు ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన బడ్జెట్ సర్పంచులు సొంత అవసరాలకు వాడుకొని కార్మికుల కడుపు కాలుస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఐకెపి వివో ఏల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రేపు అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వకపోతే ఈ నెల 11వ తేదీన ఎంపీడీవో ఆఫీస్ లో ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు పి అంజయ్య, ఎన్ నరసింహ,ఎండి జహీర్, ఏర్పుల సైదులు, ఎం రమేష్, వి ప్రభాకర్ ,కె రామలింగయ్య, సైదులు నాగరాజు, నాగయ్య, అండాలు,పెద్దమ్మ పుల్లయ్య,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులపై కపట ప్రేమ తగదు

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిందే
- జేపీఎస్‌లకు సంపూర్ణ మద్దతు
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున,
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో సకల పనులు చేయించుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిపై కపట ప్రేమ చూపించడం తగదని, తక్షణమే క్రమబద్ధీకరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని కోరుతూ జెపిఎస్‌లు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారానికి 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగిసిన ప్రొహిబిషన్ పిరియడ్ ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తేడాలు చూపిస్తూ వివక్ష చూపడం ఎక్కడి న్యాయం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్, జిల్లా నాయకులు ఎన్. నరసింహ ఎండి జహీర్, ఎం. రమేష్, రామలింగయ్య, పొట్టపంగి సైదులు,నాగయ్య, భాగ్యమ్మ, కార్యదర్శుల యూనియన్ నాయకులు కోడి రెక్క శైలజ, అశోక్, నరేష్ యాదవ్, షేక్ ఆసిఫ్, వెంకటేష్, ఝాన్సీ, ఉపేందర్, రాజశేఖర్, ప్రవీణ్, వెంకన్న, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మిల్లు పది లారీలు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

- మిల్లులను పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి మిల్లు ప్రతిరోజు 10 లారీలకు తగ్గకుండా దాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు. సోమవారం మాడుగులపల్లి మండలంలోని కుక్కడం లో ఉన్న గోదాం, మిర్యాలగూడ శివారులో ఉన్న కనకమహాలక్ష్మి కామధేను మహేశ్వరి రైస్ మిల్లులను ఆయన డీఎస్ఓ వెంకటేశ్వర్లు తో కలిసి సందర్శించి దిగుమతులపై ఆరా తీశారు. ధాన్యం దిగుమతి చాలా తక్కువగా ఉంటుందని అలా కాకుండా మిల్లర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి చిన్న మిల్లు ప్రతిరోజు 10 నుంచి 15 లారీలు, పెద్ద మిల్లులు 15 నుంచి 20 లారీలు తగ్గకుండా దాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం దిగుమతిలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. అలసత్యం వహించకుండా ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకోవాలని కోరారు. ధాన్యం దిగుమతులు మిల్లర్లు సహకరించాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కాంటావేసిన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, ఆర్ఐ సురేందర్‌సింగ్.తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కురుమేడు సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డుసభ్యులు

నవతెలంగాణ-చింతపల్లి

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,ఉపసర్పంచ్ పెంటమల్ల జంగయ్య,వార్డు సభ్యులు పొలగోని అయోధ్య, కొన్‌రెడ్డి రాములు, చిలువేరు జంగయ్య,అనంతుల భాగ్యమ్మ,జడ సైదమ్మ, కృష్ణయ్య ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు, కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ చింతపల్లి అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధు మండలఅధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నట్వ గిరిధర్,బి.సి.సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్‌పాషా, ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్,బీఆర్ఎస్ నాయకులు మాసభాస్కర్, ఎల్లంకి అశోక్,ఉడుత అక్రంయాదవ్, అండేకార్ వెంకటేష్,నాదిరి రమేష్,నాదిరి శ్రీశైలం,దండేటికార్ ప్రసాద్,దండేటికార్ మోహన్, కేశగోని రవీందర్‌గౌడ్, కాయితి బచ్చిరెడ్డి,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,బాదేపల్లి నీరంజన్, సిమర్ల శ్రీను యాదవ్,బాలగొని శ్రీను,ఆరెకంటి మురళి, పగడాల జంగయ్య, రమేష్‌నాయక్, కానందుల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.





గంగ దేవమ్మ మహోత్సవాల్లో పిల్లి రామరాజు

నవతెలంగాణ-నల్లగొండరూరల్

మండలంలోని చర్లపల్లి లో జరిగిన యాదవుల కుల దేవత గంగాదేవమ్మ తల్లి ఉత్సవాలలో సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. రూ.25వేలు కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దొండ ముతేష్ అలకుంట్ల భూపాల్ అలకుంట్ల నాగరాజు ,యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ప్రారంభించిన పిల్లి రామరాజు యాదవ్

తిప్పర్తి మండల ఎర్రగడ్డ గూడెం లక్ష్మిపురంకి చెందిన గజ్జి జనార్దన్ నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లిరామరాజు యాదవ్ ప్రారంభించారు.



విలేకరి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండలకేంద్రానికి చెందిన విలేకరి అలుగుబెల్లి ప్రతాప్‌రెడ్డి తల్లి నర్సమ్మ ఇటీవల మరణించారు.కాగా సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ప్రతాప్‌రెడ్డిని ఓదార్చారు.



నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన బ్రహ్మానందరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ ఎస్సైగా పి.సురేష్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి సోమవారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపారు.ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలిసి ఆయన రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీంచారు.నామ్‌రోడ్డు, ఎన్‌హెచ్ 167పై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే శ్రీనివాస్‌నగర్ గ్రామం కేసీ ఫంక్షన్‌హాల్ దగ్గర, సంబంధిత రోడ్డు హైవే ఆథారిటీ వారితో, నేషనల్ హైవే ఏఈతో ఆ ప్రదేశాలను సందర్శించి అక్కడ రోడ్డు పక్కన ఉన్నచెట్లను తొలగించారు. ఆ ప్రదేశంలో బోలాడ్స్, రంబుల్ స్టిక్స్ ఏర్పాటు చేశారు.గూడూరు, కొత్తగూడెంలో వద్ద మెయిన్‌జంక్షన్‌లలో లైటింగ్, రంబుల్ స్ట్రిప్స్ బోలాడ్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నామ్ రోడ్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజు, షైక్ మహ్మద్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గీత కార్మికులకు అండగా ఉంటా

నవతెలంగాణ-కోదాడరూరల్

గీత కార్మికుల అండగా ఉంటానని కౌండిన్య గౌడ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో గీత కార్మికుడు కాసాని పుల్లయ్యగౌడ్ నెల రోజుల కింద తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా కాలు విరిగిన సందర్భముగా అతనికి మెడికల్ ఖర్చుల కింద రూ.15 వేలను గీత కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును ఆయన పుల్లయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాసాని వీరబాబు, కాసాను ధన మూర్తి, కాసాని శ్రీనివాసరావు, బాల బోయిన రాజు ,బాబు, సత్యనారాయణ, రాములు, పాల్గొన్నారు.



పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-నాగారం

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ పీహెచ్సీలో నార్మల్ డెలివరీ ఎక్కువగా అయ్యేలా చూడాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని కోరారు. టైపా స్కానింగ్‌కు ఏరియాస్పత్రికి పంపించాల్సిందిగా మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, పీహెచ్‌సీ ధనమ్మ, స్టాఫ్‌నర్స్ కవిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఈతకు వెళ్లి బాలుడు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలపరిధిలోని జానకిపురం గ్రామంలో సరదాగా ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.వివరాలలోకి వెలితే గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐదుగురు పిల్లలు సరదాగా ఈతకు వెళ్లగా చెరువులో పడి సోమవారం బాలుడు మృతి చెందాడు.ఆ బాలుడు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన చెన్నబోయిన వీరయ్య,మంజుల ఏకైక కుమారుడు బన్నీ(10) తన బంధువు మామ ఇంటికి జానకిపురం వచ్చి పిల్లలతో కలసి ఈతకు వెళ్లి మృత్యువాత పడటంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.వీరయ్య మంజులకు ఇద్దరు అమ్మాయిలు ,ఒక బాబు , బాబు చిన్నవాడు కుమారుడు చనిపోయిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గుండెలు పగిలేలా విలపిస్తున్న వారిని చూసి గ్రామ ప్రజలను కంటతడి పెట్టిస్తుంది.



మన సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

మన సంస్కృతి, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.సోమవారం తుంగతుర్తి మండలకేంద్రంలో జరుగుతున్న యాదవుల ఆరాధ్య దైవం సౌనమ్మ పండుగ మహోత్సవానికి హాజరై, అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి,యాదవ సోదరులతో కలిసి సాంప్రదాయ బేరీలు మ్రోగించి,కటారులతో విన్యాసాలు చేసి మాట్లాడారు. ఈ మేరకు గ్రామదేవతలకు చేసే ఈ పండుగల ద్వారా గ్రామాలలో ఐక్యమత్యం, సోదర భావం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, భారతీయ రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశం మేరకు సోమవారం రామన్నగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అంధత్వంలేని రాష్ట్రంగా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడిభిక్షం, సర్పంచ్ మల్లయ్య, డాక్టర్ సాగరిక, హెల్త్ సిబ్బంది రోజా,ఉపేంద్ర,జానీభేగం, , జానమ్మ, ఆశావర్కర్లు రమణ,పుష్ప, అంగన్వాడీ టీచర్లు పుష్ప,వీబీకే వెంకటమ్మ, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మారోజు వీరన్న వర్ధంతిసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

పీడిత జన సామాజిక విప్లవకారుడు,మలిదశ తెలంగాణ పోరాట ఆద్యులు మారోజు వీరన్న ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ పోరాడాలని మారోజు వీరన్న అధ్యయన వేదిక కన్వీనర్ పత్తేపురం విజయ్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని కరివిరాల, కొత్తగూడెం గ్రామాల్లో మారోజు వీరన్న అధ్యయన వేదిక స్థాపించి మాట్లాడారు.ఈ మేరకు వీరన్న ఆశయ సాధన కోసం ఈ వేదిక నిరంతరం కృషి చేస్తుందన్నారు.మే 16న మారోజు వీరన్న 24వ వర్ధంతి సందర్భంగా నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, బుక్క రాజు, తిరుపతి,నారబోయిన వెంకన్న, మేడబోయిన వెంకన్న, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, గ్రామ సర్పంచ్ నకిరేకంటి విజయ్, మెంతబోయిన సింహాద్రి ,కృష్ణ ,శ్రీకాంత్, యాకన్న, విజయ్, దిలీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుపై కళాబృందంచే అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు.సోమవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు కంటి వెలుగు పై సాంస్కృతిక కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ సందర్భంగా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కంటి వెలుగు కార్యక్రమమన్నారు.సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, వివిధ శాఖలపై అవగాహన సంక్షేమ పథకాలపై కళాబృందంచే ఆటాపాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ,గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్ ,రాములు, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమంలో ప్రజల నుంచి వినతులను ఆయన స్వీకరించి మాట్లాడారు.ప్రతి సోమవారంప్రజావాణిలో వివిధ శాఖలకు చెందిన దరఖాస్తుల పెండింగ్ వివరాలను సమీక్షిస్తామన్నారు.అధికారులు సంబంధిత వివరాలతో ఉదయం 10 గంటలకు ప్రజావాణికి హాజరుకావాలని సూచించారు. ప్రజావాణిలో 54 దరఖాస్తులు రాగా వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వేబిక్స్ ద్వారా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుండి మండల తహసీల్దార్లతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు రవాణా చేయాలని, ధాన్యం రవాణా కొరకు ట్రాక్టర్లను వినియోగించాలని తెలిపారు. రైతులు అధైర్యపడవద్దని ప్రతిగింజనూ కొనుగోలు చేస్తామన్నారు.అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం పట్ల రైతులు అపోహ పడవద్దన్నారు.ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రత్యేకాధికారులు వారికి



కేటాయించిన కొనుగోలుకేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధాన్యం రవాణా వేగవంతమయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి డీఆర్ఓ రాజేంద్రకుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మట్టినమూనా సేకరణపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దూపాడు గ్రామంలోని మెల్లపల్లి లక్ష్మీనర్సయ్య క్షేత్రంలో భూసార పరీక్షకి మట్టి నమూనా సేకరణపై రైతులకు అవగాహన కల్పించామని గడ్డిపల్లి కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం మట్టి నమూనా సేకరించే విధానం, వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ యొక్క యాజమాన్య పద్ధతులు, పోషకాల లభ్యత పరిమాణంపై ఉదజని సూచిక ప్రభావం, ఆమ్ల చౌడు నేలలు పునరుద్ధరించే పద్ధతులు, పచ్చిరొట్ట ఎరువులు ప్రాముఖ్యత, సేంద్రియ పద్ధతుల్లో భూసారాన్ని పెంచే పద్ధతులు తదితర విషయాలను వివరించారు. అనంతరం మట్టినమూనా సేకరించే విధానాన్ని చూపించారు.ఈ కార్యక్రమంలో సరయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థినులు హేమలత, దీక్షిత, దివ్య, స్నేహ, మౌనేశ్వరి, రైతులు జానకిరామయ్య, అనిల్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఇటీవలే యాక్సిడెంట్‌తో మరణించిన తాటిపాముల రాములు దశదినకర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.రాములు కుటుంబానికి జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.5400 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం అధ్యక్షుడు చెవిటి జాషువా ,ఎర్ర యాదగిరి (పోషాలు) తాటిపాముల రవి, పొట్టి రమేష్ (సోమనర్సయ్య), ఎర్ర గిరిబాబు, బాకీ మహేష్, బాకీ సజాన్, తాటిపాముల వెంకటేష్, బాకీ దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా రాములు కుటుంబానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు, డ్రైవర్ జేఏసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, ఎర్ర మొగులయ్య, ఎర్ర యాదగిరి, చింతకుంట్ల పరమేష్, మందుల



రాము, వెలుగు అంజయ్య, పేరాల దయానంద్, కృష్ణ, తాటిపాముల.శ్రీను,సందీప్,ప్రేమ్, తాట ిపాముల కార్యవర్గ ఇన్చార్జ్ రవి,శ్రీను,ఎర్ర పోషయ్యా, ఎర్ర. మోగులయ్య,తాటిపాముల నర్సింహ, వెంకటేష్, చెవిటి సోమన్న, సోమయ్య, పరుశరాములు, పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చింతలపాలెం

2003-04 పదోవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలకేంద్రంలోని రవి హైస్కూల్ నందు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2003-04 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 20 సంవత్సరాల తరువాత కలవడం జరిగిందని, పూర్వ విద్యార్థులు ఎంతో సంబరాలు జరుపుకొని, తమకి చదువు చెప్పిన గురువులు గారికి ధన్యవాదములు తెలియజేస్తూ, ఇలాగే ప్రతి సంవత్సరం అందరు కలుసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకున్నారు. అనంతరం రవి హైస్కూల్ ప్రిన్సిపాల్ పాపట్ల జాకబ్‌కుమార్‌కు, వారి సతీమణి అశోకలను ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.షీల్డ్ తో పాటు, బట్టలు పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండలు, రవి, కృష్ణ, విద్యార్థులు అబ్దుల్ రహీం, రఫీ, అన్వర్, అన్వర్‌పాషా, వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాసరెడ్డి, నర్సింహ రావు, రమేష్, ఏడుకొండలు, సౌజన్య, రహీమా,దివ్య తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన కాసర్ల సోమయ్య ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బీఆర్ఎస్ నాయకులు గాజుల తిరుమలరావు సోమవారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొచ్చర్లబాబు, ఎంపీటీసీ ఏర్పుల నరేష్ రైతుబంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు సభ్యులు గాజుల ఉపేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ దాసరి బాబురావు, సైదులు, సుదర్శన్, కృష్ణ, కృష్ణయ్య ,ఆంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



రైతుల బతుకులు ఆగం

నవతెలంగాణ-మోతె

అకాల వర్షాలతో వరి ధాన్యం తడిసి అన్నదాతల బతుకులు ఆగమాగం అయ్యాయని తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.సోమవారం నడిగూడెం మండలకేంద్రంలో ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు.రైతులు రోడ్డు వెంట ఆరబోసిన వరిధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంట వర్షాలకు తడిసి రైతులు విలపిస్తున్నారన్నారు.అయితే కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడం వలన మధ్య రైతులు మధ్యదళారులకు అమ్మి దగా పడ్డారన్నారు.తరుగు పేరుతో మిల్లర్లు ఐదు కేజీల ధాన్యాన్ని కోత కోస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుండు నారాయణ, కాసాని వెంకన్న, కృష్ణ, నాగమణి, రాంబాయి, లక్ష్మీ, నగేష్, పుల్లయ్య పాల్గొన్నారు.

నూతన సీఐని కలిసిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-కోదాడరూరల్

రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డిని సీపీఐ జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ వెంకటేశ్వర్లు సోమవారం మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి శాలువా కప్పి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పేదలకు భూమిపై హక్కులు కల్పించాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో అనేక ఏండ్లుగా ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న పేదలకు భూమిపై హక్కులు కల్పించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేయాలని సోమవారం పలువురు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట నగేష్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎంతో ఖర్చు చేసి వ్యయ ప్రయాసలకోర్చి రాళ్లు, రప్పలు, చెట్లను తొలగించి భూమిని సేద్యంలోకి తీసుకువచ్చా మన్నారు. కాపుగల్లు గ్రామ రెవెన్యూపరిధిలోని సర్వేనెంబర్101, 133,292,332,420 లో నిరుపేదలమైన తాము అనేకఏండ్లుగా అదే భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. పూర్తిస్థాయిలో అందరికీ భూమిపై హక్కులు కల్పించాలన్నారు.అదేవిధంగా అట్టి భూమిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే ప్రయత్నాలను విరమింప చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బోస్‌బాబు, కర్లపూడి వీరబాబు, శ్రీను, త్రినాధ్, శివ,విజయలక్ష్మీ, సత్యవతి, సైదమ్మకోటమ్మ, ఫ్రాన్సిస్,సాయి తదితరులు పాల్గొన్నారు.



21వ వార్డులో సీసీరోడ్డు, డ్రయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని 21వ వార్డులో సోమవారం మూడు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్వహిస్తున్న సీసీరోడ్డు పనులకు మరియు సహకార బ్యాంకు వద్ద 150000 రూపాయలతో నిర్మిస్తున్న డ్రయినేజీ పనులకు కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్‌తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలో దశలవారీగా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ నారాయణ. మల్లేష్, సీతారాములు, దొంతిరెడ్డినవీన్‌రెడ్డి, వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



యంగల్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మండలపరిధిలోని గోపాలపురం గ్రామ నివాసి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యంగల్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి (52) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు.ఆయన మృతికి పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాసనాల నాగ సైదులు,ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గుర్వయ్య, యంగల్‌రెడ్డి వెంకట్రామిరెడ్డి,చీకూరి మల్లికార్జున్, అంజయ్య, కె.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



రెండో విడత కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలపరిధిలోని తాటిపాముల గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సర్పంచ్ ఎర్ర శోభ శ్రీను,ఎంపీటీసీ కొర్నే ప్రవీణ్,సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్,సూపర్‌వైజర్ పాల్గొన్నారు.


పేదోడి సొంతింటి కల తీరేనా?

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని ఆర్భాటంగా 'డబుల్' ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ఆచరణలో విఫలమై,కొన్ని గ్రామాల్లో మాత్రమే నేటి వరకు పంపిణీ చేసింది.మరి కొన్ని గ్రామాలలో పంపిణికిసిద్ధంగా ఉన్నా పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తున్నారు.కొన్ని ప్రాంతాలలో పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో లక్షలాది రూపాయల ఖర్చుతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి కాక అసంపూర్తిగా ఉన్నాయి.మరికొన్ని గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి.ప్రతి గ్రామంలో సుమారు 300 నుండి 500 మందికి పైగా సొంతిండ్లు లేక ఇబ్బంది పడుతున్న వారు ఉన్నారు.వారికి సొంత స్థలంలో ఇండ్లు కట్టుకునే వారికి ప్రభుత్వం ద్వారా రూ.3 లక్షల ఆర్థికసాయం అందించి ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నిజం చేస్తామని చెబుతున్నారు.పేదలు ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని, పూరి గుడిసెల్లో ఎవరు నివాసాలు ఉండకూడదని ప్రతి ఒక్కరికి సొంతింటి కల సహకారం కావాలని ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నారు.2022-2023 సంవత్సరాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటన చేస్తారని వివిధ సందర్భాలలో స్వయంగా రాష్ట్ర మంత్రులే చెప్తుండడంతో ఆర్థిక సమస్యల కారణంగా ఖాళీ జాగా ఉండి కూడా ఇండ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నవారు కేసీఆర్ ఎప్పుడు పథకాన్ని అమలు చేస్తారని ఎదురుచూస్తున్నారు.మార్చి నెలలో అసెంబ్లీ సాక్షిగా పేదల ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మి పథకం ద్వారా పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామని మరో మారు ప్రకటన చేశారు. దీంతో మరో మారు పేదల సొంత ఇంటి కల కలగానే మిగిలింది.ఈ లోపు ఎన్నికలు వస్తే పేదలకు సొంతిండ్లు దక్కే పరిస్థితి లేదు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి పేదల ఇంటి నిర్మాణానికి పూనుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మాటల గారడి చేస్తున్న ప్రభుత్వం

చైతన్య యువజన మండలి అధ్యక్షులు-భాషపంగు సునీల్



కొట్లాడి తెచ్చున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు నరకయాతన పడుతున్నారు.మాటల గారడీలతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలనుమభ్యపెడుతూ కాలమెళ్లదీస్తున్నాడు.సీఎంకేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీ జాగా ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు అందజేయాలి.

త్వరితగతిన పేదలఇంటినిర్మాణంచేపట్టాలి

వ్యవసాయకార్మికసంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి-మట్టిపెల్లిసైదులు



9 ఏండ్ల నుండి లక్షలాది మంది పేదలు సొంతింటి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.పేదల సొంతింటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలి.గత9 ఏండ్ల నుండి సొంత జాగా కలిగి ఉన్న వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ వస్తుంది తప్ప నేటికీ పేదల ఇంటి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. ఈ కాలంలో అనేకమంది ఒకే ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు సంసారం చేస్తూ జీవిస్తున్నారు.కేసీఆర్ మాటలు కోటలు దాటుతున్నాయి..కానీ కాళ్లు గడప దాటడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం విధి విధానాలు రూపొందించి పేదల సొంతింటి కలను నిజం చేయాలి. లేనియెడల రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.

కేసీఆర్‌ను గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

వైఎస్సార్ తెలంగాణ యువజన నాయకులు-రఫీ



మాటల గారడీలతో తెలంగాణ ప్రజలను మభ్య పెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలకు ముందే ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలి.లేకపోతే సరైన మూల్యం చెల్లించక తప్పదు.

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా కి వచ్చే గోదావరి నీరు హైదరాబాద్ మెట్రో బోర్డుపైపులైన్ల మరమ్మత్తు పనుల కారణంగా 8,9, 10 తేదీల్లో మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కార్య నిర్వాహక ఇంజనీర్, డి.లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. హైదరాబాద్ మెట్రో బోర్డు మరమ్మత్తు పనుల నిమిత్తం నీటి సరఫరా నిలిపివేస్తున్నందున ప్రజలు గమనించాలని తెలిపారు. జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలోని , ఆలేరు, బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, గుండాల, మోటకొండూరు ,ఆత్మకూరు, యాదగిరిగుట్ట , భువనగిరి నియోజకవర్గంలో ,బీబీనగర్, వలిగొండ, భువనగిరి, పోచంపల్లి, రామన్నపేట మండలాల పరిధిలోని ఆవాసాలకు నీటి సరఫరాను నిలిచిపోతుందని పేర్కొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ- రాజాపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం 272వ రోజుకుచేరుకుంది. దీక్షకి కలకుంట్లకొమురయ్య, బండారి రాజు, చల్లూరి చిన్న పోచయ్య, కటకంనగేష్, ఎలగందులశ్రీనివాస్, సినశ్రీపతి ,కటకంప్రశాంత్, కటకంగణేష్, కటకంశివ, రచ్చనర్సింహులు , బత్తిని బాలయ్య, తమ్మడినర్సింహులు , గణపురంనర్సింహులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 26 ఫిర్యాదులను అందుకున్నారు. ఫిర్యాదులలో రెవెన్యూ శాఖ 19, జిల్లా అటవీ శాఖ 1, జిల్లా గ్రామీణాభివృద్ధి 2, లాండ్ అక్విటిషన్ 01,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి 1, గనులు, భూగర్భ జల శాఖ 01, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 1, స్వీకరించారు. ప్రజావాణి స్వీకరణ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరావు చారి, కలెక్టరేట్ సూపరింటెండెట్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యనే

- ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయడమే తమ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డు రాంనగర్‌లో ఉదయం నుండి పర్యటిస్తూ వార్డు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం .రాంనగర్ టీయూఎఫ్ఐడీసీ నిధులు 56 లక్షలా 92 వేలతో వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని పోచంపల్లి అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో జరగనిఅభివృద్ధి నేడు జరిగిందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని గ్రామ అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వార్డులో డ్రైనేజీ సమస్యలను పరిశీలించి వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. పోచంపల్లి పట్టణం నుండ రేవనపల్లి గల చెరువు కట్టపై ఎంఎంఆర్ నిధులు రెండు కోట్ల పద్దెనిమిది లక్షల రూపాయలతో వేసిన రోడ్లను పరిశీలించారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎండి.యాఖూక్‌కు వైద్య ఖర్చులు నిమిత్తం లక్ష రూపాయల ఎల్ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పౌరులందరికీ రాజ్యాంగ గ్రంథం అందజేయాలని వినతి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

దేశాన్ని నడిపిస్తున్న భారత రాజ్యాం గ్రంథాన్ని ప్రతి పౌరులందరికీ అందజేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు సంజీవ్ మహారాజ్ మాట్లాడారు.నూటికి 90శాతం గా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు రాజ్యాంగం పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్లే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగస్వామి శాంతి కుమార్, మండల నాయకులు సాయికుమార్, సందీప్, సురేష్, సైదులు, రాజు, నగేష్, శివాజీ, హరికృష్ణ, సాయి, మధు, ఇస్తారే, తదితరులు పాల్గొన్నారు.

15 నుండి సీఎం కప్ టోర్నమెంట్ క్రీడలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



సీఎం కప్ టోర్నమెంట్ మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలలో క్రీడలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనుంజయ తెలిపారు. సీఎం కప్ క్రీడల నిర్వహణలో భాగంగా సోమవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే సీఎం కప్ క్రీడలను ప్రతి గ్రామం నుండి 15 నుండి 36 ఏండ్ల వయస్సు యువతి యువకులు అన్ని వర్గాల వారు పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు.మండల స్థాయిలో ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ , కబడ్డీ , ఖోఖో ,వాలీబాల్ , పోటీలు మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు, జిల్లా స్థాయిలో తేదీ 22 నుండి 24 మే 2023 వరకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్(బాలుర)లో నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల స్థాయిలో మండల కమిటీ వారు తెలంగాణ క్రీడా ప్రాంగణంలో, హై స్కూల్స్ లలో, గురుకుల స్కూళ్లలో పోటీలు నిర్వహిస్తారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్స్ ని అందిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, రాచకొండ కమిషనరేట్ ఏసిపి సైరెడ్డి వెంకటరెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ స్టాలిన్ బాబు, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జెడ్పీ సిఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు రోజు రూ.600

- వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహా

నవతెలంగాణ-చౌటుప్పల్



ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి రూ.600, ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలనివ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం చౌటుప్పల్ మండలపరిధిలోని చిన్నకొండూరు ఉపాధిహామీ పని ప్రదేశాన్ని ఆ సంఘం మండలకమిటీ నాయకులతో కలిసి ఆయన సందర్శించి, కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడారు. అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. చట్టం వచ్చిన నాడు కార్మికులకు పనిముట్లు, నీడ కోసం టెంట్లు, తాగడానికి నీరు, దూర ప్రాంతానికి వెళ్తే ప్రయాణ ఛార్జీలు, పని ప్రదేశంలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉండేవని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం వాటన్నింటిని తగ్గించి, అనేక జీఓలు తీసుకువచ్చి కూలీలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఉపాధిహామీలో పనిచేయకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిన్నకొండూరుతోపాటు జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న డబ్బులను కూలీలకు ఇవ్వాలని, గాయపడిన కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలకార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లాకమిటీ సభ్యులు బోయ యాదయ్య, రాపోతు పద్మ, మండలకమిటీ సభ్యులు నత్తి నరేశ్, కార్మికులు అయితరాజు సంతోష, దేవరకొండ బాలమ్మ ఎమ్‌డి.ఫాతిమా, పార్వతి, బాతరాజు సాలమ్మ, బక్క బుచ్చమ్మ, లచ్చమ్మ, సుగుణమ్మ, రాధమ్మ యాదమ్మ, పుష్పలత, కల్పన, బుచ్చయ్య పాల్గొన్నారు.

ఘనంగా గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఆలేరుటౌన్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, టేస్కబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలు సమక్షంలో భారీ కేక్ కట్ చేసి నిర్వహించారు. గజమాలతో ఆయనను సన్మానించారు. అంతకుముందు గాంధీజీ విగ్రహం ఆవరణ నుండి బర్త్ వేదిక వరకు బాణాసంచా పేల్చుతూ ర్యాలీగా వచ్చారు.మిఠాయిలు పంచుకున్నారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. బర్తడే వేదికపై అభిమానులు ప్రజాప్రతినిధులు మహేందర్ రెడ్డిని కలిసి ఎందుకు పోటీపడ్డారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం ఆధ్వర్యంలో వార్డుల వారీగా కార్యకర్తలు కలిసి పూలమాలలతో వేసి, శాలువాలతో సన్మానించారు. మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్, చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు బీజన బాలరాజు,బీఆర్ఎస్ కోశాధికారి డాక్టర్ మురహరి, బహదూర్ పేట రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కూళ్ల వెంకటేశ్,జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, గ్రంథాలయాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి,వార్డు కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, తూర్పు గూడెం సర్పంచ్ వంగల శ్రీశైలం, పో రెడ్డి శ్రీనివాస్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్,దయ్యాల సంపత్, వస్పరి శివకుమార్, చీమ శివమాల్లు, సీస మహేశ్వరి, సుజాత , మల్లమ్మ అభిమానులు కార్యకర్తలు అధిక



ఆలేరుటౌన్

సంఖ్యలో పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార సంఘ బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్,



యాదగిరిగుట్ట

దడిగే సత్యం, వస్పరి శివకుమార్ ,ఎండి జమాల్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.అంతకుముందు ప్రభుత్వ విప్ సునిత తో పాటు మహేందర్రెడ్డి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్నారు.అనంతరం కొండ కింద అభిమానులు ఏర్పాటు చేసిన బారి కెక్ కట్ చేశారు.ఆయన సొంత గ్రామం వంగపల్లి లో కూడా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ,మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ ,మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్,జెడ్పిటిసి అనురాధ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శ్రీధర్ ,సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ,నాయకులు మిట్ట వెంకటయ్య ,గుండ్లపల్లి భరత్ ,కొండల్రెడ్డి ముక్కెర్ల సతీష్ యాదవ్ ,ఆవుల సాయి ,శివరాత్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణమ్మ టెక్నాలజీతో జిల్లా విద్యాశాఖ ఎంఓయు ఒప్పందం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

జి నారాయణమ్మ టెక్నాలజీ సంస్థలచైర్మెన్ శ్రీవిద్య, వారి సంస్థల అదికారులచే యాదాద్రి జిల్లా కలెక్టర్ విద్యాశాఖకు టెక్నికల్ సపోర్ట్ చేసేందుకు కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంఓయును కుదుర్చుకున్నారు. భవిత సెంటర్లలోని సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలకు ఉపయోగపడే కృత్యాలు, ఇంటర్మీడియట్ శాఖ లోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు బేసిక్ కంప్యూటర్ ట్రైనింగ్, సోలార్ విద్యుత్ ను వినియోగించుకోవడం పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం, అటల్ టిం కరింగ్ లాబ్స్ వాడకం పై సైన్స్ టీచర్లకు శిక్షణ ఇవ్వడం లాంటిది ఎంఓయులో ఉన్నాయి. రాబోయే విద్యా సంవత్సరంలో సంబంధిత పాఠశాలలో నిర్వహణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఈ నెల 10న జిల్లాలో కంప్యూటర్ ట్రైనింగ్ ను మొదలు పెట్టాలని జిఎన్ ఐటిఎస్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో 6 స్కూల్స్ కు అటల్ టంకరింగ్ లాబ్స్ మంజూరై మెటీరియల్ కూడా సప్లై కావడం జరిగిందని వాటిని వినియోగంలోకి తీసుకొని రావడానికి జిఎన్ఐటిఎస్ సహకారం అందించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని రమణి , జిల్లా విద్య శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి ,యాదగిరిగుట్ట ఎం ఈ ఓ కృష్ణ, సెక్టరియల్ అధికారిని అండాలు పాల్గొన్నారు.

బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను జైలుకు పంపించాలి

డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను పదవి నుండి తప్పించి, అరెస్టుచేసి జైలుకు పంపించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధిస్తున్నాడని దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 15 రోజులుగా మల్లయోధులు నిరసన వ్యక్తంచేస్తుంటూ కనీసం కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. దేశానికి ఎన్నో గౌరవప్రదమైన అవార్డులు తెచ్చిన రెజ్లర్ల డిమాండ్లను మోడి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం హేయమైన చర్య అన్నారు. రెజ్లర్ల పోరాటాన్ని నీరుగార్చే విధంగా పోలీసులతో నిర్బంధం చేస్తున్నారని తెలిపారు. రెజ్లర్లను ప్రోత్సహించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు చేయడం లేదన్నారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను పదవి నుండి తప్పించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.



భారీ కాన్వాయ్‌తో యువ సంఘర్షణ సభకు తరలిన బీర్లఐలయ్య

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

హైదరాబాద్ సరూర్నగర్ లో నిర్వహించిన నిరుద్యోగ డిక్లరేషన్ సంఘర్షణ సభకు పిసిసి కార్యదర్శి ఆలేరు ఇంచార్జ్ బీర్ల ఐలయ్య 450 కార్ల కాన్వయ్ తో గుట్ట నుండి బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ డిక్లరేషన్ను ప్రియాంక గాంధీ ఈ సభలో నే ప్రకటిస్తారని అందుకే ఎక్కువగా యువకులు బహిరంగ సభకు తరలివస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఎంపీపీ చీర శ్రీశైలం నాయకులు ముఖ్యర్ల మల్లేశం,బందరపుభిక్షపతి ,గుండ్లపల్లి నరసింహ , బుడిదభాస్కర్ , గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొటో కాల్ పాటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని భువనగిరి ఎమ్మెల్యే ప్రారంభించకుండానే, ప్రారంభించినట్టుగా దేవాలయంలో శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి, ప్రొటో కాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి గ్రామ సర్పంచ్ ఎల్లాముల శాలిని జంగయ్య యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమాత్ పల్లి గ్రామంలో స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణం దాతల సహకారంతో ఆలయ పూననిర్మానం జరిగే క్రమంలో 22 , ఏప్రిల్ 2022న దేవాదాయ శాఖ వారు కమిటీ వేయగా, తమకు తెలియకుండా ఎమ్మెల్యే లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రారంభించకుండానే, ప్రారంభించినట్లుగా గట్టు చప్పుడు కాకుండా శిలాఫలకం వేసి , అందులో ప్రొటోకాల్ పాటించకుండా గ్రామ సర్పంచ్‌ను అవమానపరిచారని ఆరోపించారు. అక్రమంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగిస్తూ, దేవాదాయ శాఖ అధికారులపై, ఆలయ కమిటీ చైర్మెన్ పాలకవర్గంపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- భువనగిరిరూరల్



గ్రామ పంచాయతీ సెక్రెటరీలను ప్రభుత్వం గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం తక్షణమే రెగ్యూలర్ చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం 11వ రోజుకు చేరుకుంది. శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలాన్ని ప్రభుత్వ నోటిఫికేషన్ లో 3 సంవత్సరాలను ఇచ్చి నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న రెగ్యులర్ చేయలేదని, తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన 2018లో 8 లక్షల మంది పోటీపడి రాష్ట్రవ్యాప్తంగా 9358 మంది పంచాయితీ కార్యదర్శులుగా రాత పరీక్ష ద్వారా ఎంపిక చేయబడ్డారని ఈ మేధో సంపత్తిని ప్రభుత్వం వినియోగించుకోకపోగా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని విమర్శించారు. పంచాయతీ కార్యదర్శుల ఐక్య కార్యాచరణ కమిటీ నిర్వహించబోయే పోరాటానికి సీఐటీయూసంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరే రాజు, ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ నజీర్ నాయకులు జ్యోతి ,శ్రీనివాస్ , పద్మా రెడ్డి , అనిల్, చంద్రయ్య యాదవ్, మంజూల పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ మద్దతు

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సోమవారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ రాసాల బాలస్వామి, గొపె రాజయ్య, నరాల బాలకృష్ణ పాల్గొన్నారు.

భూపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ -అడ్డగుడూర్



సీపీఐ(ఎం) బలోపేతనికి కృషి చేసిన మండల కమిటీ సభ్యులు ఎర్ర భూపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో భూపాల్‌రెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 నుంచి క్రియశీలక సభ్యత్వం తీసుకొని అప్పటి నుంచి శమాల మల్లారెడ్డి, మండల నారాయణ, లతో కలిసి కౌసల్య దేవి మీద పోరాటం చేసి కోటమర్తి ప్రజలకు భూమి పంచడంలో కీలకంగా పని చేసి అప్పటి దళాలకు వారధిగా పని చేసి కూలీలా రేట్ల పెంపుకు కృషి చేసిన నాయకుడు ఎర్ర భూపాల్ రెడ్డి అని అన్నారు. మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ కోటమర్తి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతనికి కృషి చేసిన ఎర్ర భూపాల్ రెడ్డి భౌతికంగా దూరమైన ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పెరలా యాదగిరి, ఎర్ర అందీప్, సీపీఎం గుండాల మండల కార్యదర్శి మదేపురం రాజు,మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, నల్లల మల్లరెడ్డి,పరెపటి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యువ రైతు కరెంట్ షాక్ తో సుబ్బురు ఆంజనేయులు మృతిచెందాడు. కుటుంబాన్ని సోమవారం కురుమ యువ చైతన్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, బీఆర్ఎస్ మండల యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు, -గ్రామ ఉపసర్పంచ్ గడ్డం కొండల్ రెడ్డి, గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు సుబ్బురు శ్రీశైలం, వార్డ్ మెంబర్స్ సిలివేరు బిక్షపతి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సిలివేరు భూములు, యూత్ అధ్యక్షులు, గోపీ సురేందర్, సుబ్బురు కొండల్, సుబ్బరు రవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ఎలగందుల స్వప్న పెళ్లికి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసీ సి పీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ ఎంపిటిసి జూకంటి అనురాధ అనిల్ సోమవారం 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీ ల రామన్న, వార్డు సభ్యులు నరసింహులు, లలిత, వెంకటేశ్వర్లు, రమేష్, రోశయ్య సత్య ఋషి ,రాములు, రామ రుషి, రామ నరసయ్య ,శ్రవణ్ ,కేశవులు, రమేష్, లక్ష్మయ్య రాజయ్య, నర్సింగరావు, శివ మురళి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: పట్టణ కేంద్రానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.ఆమె కుటుంబానికి సోమవారం స్వాతి చికెన్ సెంటర్ ప్రోప్రైటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సమ్మయ్య, కనకయ్య ,లక్ష్మణ్ ,రాజనర్సు వెంకటేష్ ,కరుణాకర్ కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణ బంద్ విజయవంతం చేయండి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు రైల్వే అండర్ పాస్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరుతూ ఈ నెల 9న చేపట్టనున్న పట్టణ బంద్ విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు ఎలగందుల రమేష్ కోరారు. పట్టణంలో సోమవారం నాయకులు గనగాని రాజుతో కలిసి బంధు విజయవంతం కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ రెడ్డి నూతన దంపతులను సోమవారం వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, నాయకులు అంతటి రమేష్, పున్న వెంకటేశం, కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, సూదిని చంద్రారెడ్డి, అంబటి ఆదిరెడ్డి, నవీన్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యాచరణ సదస్సు హాజరైన బూర నర్సయ్య, హరిశంకర్ గౌడ్

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

హైదరాబాద్, నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ నేల 18 తేదీన జరిగే రాష్ట్ర స్థాయి ఓ.బి.సి మెర్చా సమ్మేళనం కార్యాచరణ గూర్చి జరిగిన ముఖ్య నేతల సమావేశంలో, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , ఓ.బి.సి మెర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్ తో కలిసి బి జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం తెలంగాణ ఓబీసీ మెర్చా సమ్మేళనం పోస్టర్ ని నాయకులతో అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీరాష్ట్ర మెర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ , ఓ.బి.సి మెర్చా నాయకులు సంజయ్ గాన్తె, ఆనంద్ గౌడ్ , వెంకటేష్ , చింతల సురేందర్ యాదవ్ ,బూర మల్సూర్ , భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బండ సోమవారంలో కంటి వెలుగు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని బండ సొమరం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య , స్థానిక సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందత్వ నిర్మూలనకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, వైద్య సిబ్బంది డాక్టర్ కాంచన, సురేష్, నాయకులు నానం కృష్ణ గౌడ్, వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి ఆదివారం సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు ,మండల కన్వీనర్ మురిగాడి రమేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి అశోక్ ,రైతు సంఘం మండల కార్యదర్శి పిక్క గణేష్ ,సంఘ నాయకులు ఆంజనేయులు, నర్సింలు, భాను ,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు


మోటకొండూర్

నవతెలంగాణ -మోటకొండూర్

మండల కేంద్రంలో డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మహేందర్ రెడ్డి కేక్ కట్ చేసి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్ సి వి రాములు, ఏం ఎస్ ఎస్ నిర్మల, ఉపేందర్ రెడ్డి, శ్రీను, ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్లఇందిరా సత్యనారాయణ రెడ్డి,జడ్పీటిసి పల్లా వెంకట్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లేందుల మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోట్ల యాదగిరి, యువజన అధ్యక్షులు బీస కృష్ణంరాజు గౌడ్, సెక్రెటరీ జనరల్ పన్నాల నవీన్ రెడ్డి,ఎస్సీసెల్ మండల అధ్యక్షులు బోడ మహేష్, ఎర్ర మల్లేష్ ,సీసా బాలరాజు, పోలేపల్లి స్వామి, యంపాల సునీల్ రెడ్డి, జివిల్కపల్లి వెంకటేష్, ఉమాశంకర్, గణేష్ ,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జననేత డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేందర్ రెడ్డి హాజరై పలు గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు ఏర్పాటుచేసిన కేకులను కట్ చేసి ప్రతి ఒక్కరి కార్యకర్త చేత శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేశ్, పీఏసీఎస్చైర్మెన్ మొగులగాని మల్లేశం, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య ,యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిరమైన వెంకటేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్ ,సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, సర్పంచులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,పాండరీ, జయమ్మ ,పద్మ పర్వతాలు ,శ్రీశైలం, నవ్య ,లక్ష్మీ, మహేందర్ రెడ్డి ఎంపీటీసీ అనురాధ అనిల్ యువజన విభాగం అధ్యక్షులు కృష్ణ, విద్యార్థి విభాగం అధ్యక్షులు భానుచందర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట పాపిరెడ్డి ,స్వామి, మహేందర్ ,అంజయ్య, బిక్షపతి, శ్రీను ,మధు, మహేందర్ ,ఉప సర్పంచ్ లు మహేందర్, సత్యనారాయణ, రామన్న, మహేందర్, అనిత, పద్మ ,నాయకులు రామకృష్ణ ,సురేష్ ,గణేష్ ,మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్

రాజాపేట: డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ం మండల కేంద్రంలోని అంగడి బజార్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం ఆ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు నాకిర్తి రాజిరెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ,మదర్ డైరీ డైరెక్టర్లు గాల్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి ,రాంరెడ్డి , చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఉపేందర్, బిఆర్ఎస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ , విజిలెన్స్ కమిటీ మెంబర్ సందిల భాస్కర్ గౌడ్, లక్ష్మారెడ్డి, గుంటి మధు,జస్వంత్, గోపిరెడ్డి ,రాజు,నర్సింలు, పల్లె సంతోష్, శ్రీశైలం, బిక్షపతి, వీరేశం, రేగు సిద్ధులు ,ఎడ్ల బాలలక్ష్మి, బూర్గు భాగ్యమ్మ, నవీన్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

నిరుత్సాహాన్ని వీడి ఉద్యోగం కోసం కష్టపడాలి

- మహిళా శిశు సంక్షేమ శాఖ రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.జగదీశ్వర్

నవతెలంగాణ- నల్గొండ



నిరుత్సాహాన్ని వీడి పట్టుదలతో చదివినట్లయితే ఆశించిన ఉద్యోగాన్ని పొందగలుగుతారని, ఏ ఉద్యోగానికైనా ప్రయత్నిస్తేనే లక్ష్యం చేరుకోగలమని మహిళా శిశు సంక్షేమ శాఖ రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.జగదీశ్వర్ చెప్పారు. సోమవారం స్థానిక చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో కేవీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రూప్1,2,3,4 అభ్యర్థులకు ఆన్లైన్ శిక్షణ కోసం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనా సమావేశానికి ఇండియన్ మెమరీ కౌన్సిల్ మల్టీ గిన్నిస్ రికార్డ్ హెూల్డర్ స్క్వాడ్రన్ లీడర్ జయసింహ, రాష్ట్రీయ స్వయంసేవక్ దక్షిణ మధ్య క్షేత్ర సేవ ప్రముక్ ఎక్కా చంద్రశేఖర్తో కలిసి ఆయన హాజరై ప్రసంగించారు. ఇప్పటి వరకూ నిర్వహించిన ఏ కాంపిటేటీవ్ ఎగ్జామ్సైనా నల్లగొండకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇదే స్ఫూర్తితో అభ్యర్థులు అన్ని పరీక్షలలో ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం సాధ్యం కాదని, ఉద్యోగాలు రాని వారూ నిరుత్సాహ పడకుండా ప్రయత్నిస్తూ వారికి అభిరుచి ఉన్న రంగాలలో ఉన్నతంగా రాణించాలన్నారు. స్క్వాడ్రన్ లీడర్ జయసింహ మాట్లాడుతూ పట్టుదల కృషి నిరంతర సాధన ఉన్నట్లయితే మనం ఎన్నుకున్న గమ్యాన్ని చేరుకుంటామని ఒక టెండూల్కర్, విరాట్ కోహ్లీల నిరంతర సాధన చేసుకోవాలన్నారు.ఆర్ఎస్ఎస్ నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ జీవితంలో దుర్భరమైన పరిస్థితులలో కూడా మనోధైర్యంతో ఎంతోమంది అనేక విజయాలు సాధించారన్నారు. ఫౌండేషన్ చైర్మన్ కర్నాటి విజయ్కుమార్ మాట్లాడుతూ నిరుపేదలైన విద్యార్థులకు స్టడీ మెటీరియల్, కోచింగ్ సెంటర్లకు వెళ్లే డబ్బులు లేక ఆర్థిక భారమవుతుందని మంచి సంకల్పంతో పేద విద్యార్థులందరికీ ఆన్లైన్ కోచింగ్ ద్వారా గ్రూప్ ఎగ్జామ్స్ అన్నిటికీ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 300 మంది విద్యార్థులు స్క్రీనింగ్ టెస్టుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనగణ మన ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్, దోసపాటి శ్రీనివాస్, పోలోజు నాగేందర్, పోలా జనార్ధన్, అలుగుబెల్లి శ్యాంసుందర్ రెడ్డి, భరత్, గణేష్, మహేష్, జయపాల్ రెడ్డి, ప్రదీప్, యామ దయాకర్, బండారు ప్రసాద్, రావిరాల వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ- ఆలేరురూరల్

ఎండనక వాననక కష్టపడే ఉపాధి కూలీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు అన్నారు .సోమవారం మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఉపాధి కూలీలు పని ప్రదేశాలు సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .కూలీలకు తగిన వేతనం పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలకు రెండు మూడు వారాలు చేసిన కొన్ని డబ్బులు రాలేదని యూపీఏ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో ఉపాధి అని నాలుగు శాతం ఉందన్నారు ఉపాధి రక్షణ కోసం కార్మికులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఉచిత బీమా సౌకర్యం ప్రమాదంలో చనిపోయిన కూలీలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లలిత బిక్షపతి నరసయ్య బిక్షపతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని వినతి

నవతెలంగాణ -ఆలేరురూరల్

ధాన్యానికి ఎలాంటి కారణాలు చూపకుండా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని ఏఐకెఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షుడు సుంచు యాకోబు కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య ,ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ,డివిజన్ కార్యదర్శి కుమార్, నాయకులు అంజయ్య, బాల నరసయ్య, రామచంద్రు ,మైసయ్య పాల్గొన్నారు.

యువగర్జన సభకు భారీగా తరలిన నాయకులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



బ.ువనగిరి నియోజవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 300 బండ్లతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరినట్లు తెలిపారు. బయలుదేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, మండల అధ్యక్షులు కోట పెద్ద స్వామి, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు, నాయకులు మజహార్, యువజన కాంగ్రెస్ అసంబ్లీ అధ్యక్షులు ఎండీ అవైస్ చిస్తి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముచ్చలా మనోజ్ కుమార్, పుట్ట గిరీష్,కొండల్, కొల్లోరి రాజు, మహేందర్, ఫయాజ్, శ్రీలత, బాల స్వామి, వాసు, శ్రీధర్, మజర్, అభిద్ లు పాల్గొన్నారు.

రామన్నపేట : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సరూర్నగర్ మైదానంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభకు మండల వ్యాప్తంగా ఉన్న యువకులు, నిరుద్యోగులు, నాయకులు సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ ఇంచార్జ్ కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, నాయకులు సింగన బోయిన జంగయ్య, సంగిశెట్టి బాబు, మహేశ్వరం అశోక్, ఎండి ఏజాస్, గురుకు శివ, నోముల లింగస్వామి, గాదె నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో...

హైదరాబాదులో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మేడి రవిచంద్ర, మిద్దెలపురి ఐలయ్య, మిర్యాల మల్లేష్, గోగు హరి ప్రసాద్, పున్న వెంకటేష్, సుధాకర్, సంకబుడ్డీ సైదులు, గోవర్ధన్, శిరీషాల సాలయ్య, స్వామి తదితరులుపాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలో నిరుద్యోగ యువకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పెద్దఎత్తున హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే సభకు కోదాడ నుండి భారీగా తరలివెళ్లారు.రానున్న ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, నారాయణ, రేవంతన్న సైన్యం కోదాడ నియోజకవర్గ నాయకులు జలంధర్ భగత్, ప్రభాకర్,రవి,నవీన్,అశోక్,శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో జరిగే నిరుద్యోగ సంఘర్షణ సభకు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి సమక్షంలో నేరేడుచర్ల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లాయి. తరలిన వారిలో మెండ జానయ్య, నాగమల్ల వెంకన్న, చందమల్ల రవి, మెండే నాగరాజు, జంగిలి నరసయ్య ఉన్నారు.

అవినీతి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-అర్వపల్లి

జాజిరెడ్డిగూడెం గ్రామంలో అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ చక్రహరి నర్సింహారాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మాట్లాడారు.జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఐదేండ్లుగా వాటర్ ప్లాంట్ డబ్బులు నెలనెలా జమ చేయకుండా వచ్చిన ఆదాయాన్ని కొందరు సొంతఖర్చుల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు.మూడేండ్ల కింద గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు గ్రామసభ నిర్వహించలేదన్నారు.వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.జాజిరెడ్డిగూడెం గ్రామపరిధిలోని నేషనల్ హైవే వెంట పల్లెప్రగతి చెట్లు పెంచకుండా రూ.లక్షల అవినీతికి పాల్పడిన ప్రజాప్రతినిధులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బీసీలు ఐక్య పోరాటాలు నిర్వహించాలి

నవతెలంగాణ-అనంతగిరి

రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి, జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు.సోమవారం అమీనాబాద్ గ్రామంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బీసీలు ఇంకెంతకాలం పల్లకి మోసే బోయిలుగానే మిగులిపోయారన్నారు.దేశంలో 92 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలు ఐక్యత సాధిస్తే కేవలం 8 శాతం ఉన్న వర్గాలు అధికారానికి దూరం అవుతాయన్నారు.అట్టడుగు వర్గాలే అధికారాన్ని అధిరోహించాలనే అంబేద్కర్ కలలు నిజం కావాలంటే కలిసికట్టుగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా బీసీలు కండ్లు తెరిచి పోరాట బాటపట్టాలన్నారు.పార్లమెంట్‌లో రాజకీయ రిజర్వేషన్ సాధించేంత వరకు ఉద్యమాలు చేయాలన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు మాత్రమే ఓట్లు వేసేందుకు చైతన్యం వచ్చేవరకు, మడమతిప్పని పోరాటం చేయాలన్నారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం అనంతగిరి మండల అధ్యక్షుడిగా దొంగిరి శ్రీనివాస్,యువజన విభాగం అధ్యక్షుడిగా అంకతి రమేష్‌ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకటరమణాచారి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చురాజ్యం, నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి, నిగిడాల వీరయ్య, యరసాని నాగమణి,లక్ష్మీ, ఊదర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నాగారం: సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం లాంటిదని బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు కలెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు.నాగారం మండలపరిధిలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన పరపటి శివకుమార్,కడారి మహేష్‌లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో వారి చికిత్స నిమిత్తం ఆస్పత్రి ఖర్చుల కింద మొత్తం ఇరువురికి రూ.71 వేల విలువైన చెక్కులను ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తిగుళ్ల ప్రశాంత్, కంచుగట్ల లింగయ్య అవులయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఆవుల శంకర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.44 వేల చెక్కును సోమవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి శంకర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల వెంకటయ్య, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్లు అధికారులు కుమ్మక్కు

- ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు
- మంత్రి కనుసనల్లోనే అవినీతి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు కావస్తున్న ఒకో కేంద్రానికి 68, 60 లారీలకు పైగా ధాన్యం నిల్వ ఉందని ధాన్యం కొనుగోలు భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని రామోజీ తండా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు. రైతు వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రత్యేకంగా కొలతల పత్రం ఇవ్వకుండా దగా చేస్తున్నారన్నారు.జిల్లాలో మార్చి 25న ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాల్సి ఉండగా నెల రోజులు గడిచాక ప్రారంభించి, ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు 10శాతం కూడా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదన్నారు.దీని వెనుక అధికారులు మిల్లర్లు పెద్ద ఎత్తున అక్రమాలు చేస్తున్నారని, దీనికి మంత్రి జగదీశ్‌రెడ్డి అంతర్గత మద్దతు ఉందన్నారు.కాంటాల్లో జాతీయ చేసి బ్లాక్ మార్కెట్లో ధాన్యాన్ని కింటాకు రూ.1300 నుండి రూ.1700లకు కొనుగోలు చేసి అదే ధాన్యాన్ని తిరిగి దాన్ని కొనుగోలు కేంద్రాల్లోకి తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు కుట్ర జరుగుతుందన్నారు.రామోజీతండా గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలుకేంద్రాన్ని



పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా కొంతమంది రైతులు తమ ధాన్యం కాంటా వేసినా ఇప్పటివరకు కొనుగోలు పత్రాలు, ట్రక్ షీట్లు ఇవ్వడం లేదంటూ రైతులు చెబితే వెంటనే సంకినేని వెంటనే తహసీల్దార్ పుష్పకు ఫోన్ చేసి రైతుల సమస్యలను వివరించారు.ధాన్యం కాంటా వేసిన వెంటనే రైతులకు కొనుగోలు పత్రాలు, ట్రక్‌షీట్స్ ఇచ్చేలాచూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు రాంరెడ్డి, కాపు రవి, కర్నాటి కిషన్, సంధ్యాలసైదులు, కర్నాకర్‌రెడ్డి, సారయ్య, మల్సూర్, వీరేంద్ర పాల్గొన్నారు.

పార్టీని బూత్‌ల వారీగా పటిష్టం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో బీఆర్ఎస్‌ను బూత్‌ల వారీగా పటిష్టం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు.సోమవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ బూత్‌స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు , తిరుమలగిరి మండల, మున్సిపాలిటీ అన్ని బూతులలో పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత సురేందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు దూపటి రవీందర్, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మున్సిపాలిటీ వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దుబ్బగూడెం గ్రామములో బీజేపీ బూత్ కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోకల రాములు, సర్పంచ్ బొడి నరహరి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కాగా అధ్యక్షునిగా భూక్యా హుస్సేన్, కార్యదర్శిగా నూనావత్ రవీందర్, మన్ కి బాత్ అధ్యక్షులు భూక్యా భాస్కర్, సభ్యునిగా రాంబాబును ఎన్నుకున్నట్లు బొడి నరహరి తెలిపారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, వార్డు సభ్యురాలు యశోద, భీంలా, భూక్యా పాప, తదితరులు పాల్గొన్నారు.

16 నుండి 31వ తేదీ వరకు మారోజు వీరన్న వర్ధంతిసభలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 16న నుండి 31 వరకు మారోజు వీరన్న 24వ వర్ధంతి సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అమరవీరులను స్మరిస్తూ జరిగే సభలను జయప్రదం చేయాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బహుజన కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలో వర్ధంతిసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎండి రఫీ, చిప్పలపల్లి యాదగిరి, నరసింహ, బాలయ్య ఆవిల్లయ్య, వెంకటమ్మ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

నాగారం : బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్యగౌడ్ కోరారు.సోమవారం మండలపరిధిలోని పసునూరు, నాగారం, బంగ్లా గ్రామాలలో ఆ పార్టీ బూత్ లెవెల్ కమిటీ నిర్వాహకులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ కమిటీ నిర్వాహకులలో ఎవరైతే ఎక్కువ కష్టపడతారో వారికి పార్టీలో తగిన ప్రాధాన్యతను కల్పిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి బూత్‌కు ఇద్దరు చొప్పున కమిటీ నిర్వాహకులను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పొదిల రమేష్‌గౌడ్,బీఆర్ఎస్ మండల నాయకులు చిల్లర చంద్రమౌళి ,దోమల బాలమల్లు, చిత్తలూరి వెంకటేశ్వర్లు, మామిడి వెంకటయ్య, కంచరి విజయ్, బిక్కి సోమయ్య, సర్పంచులు కుంభం కరుణాకర్, వెల్పుల సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలి

నవతెలంగాణ-నల్గొండ

22 రోజులుగా కనీస వేతనం కే,26 వేల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న వీవోఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. సోమవారం ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో గత 22 రోజులుగా జరుగుతున్న సమ్మెకు మద్దతుగా సీఐటీయూ తిప్పర్తి మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా ప్రజలకు అందించడంలో విశేష కృషి చేస్తున్న వీవోఏలను పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడం సిగ్గుచేటు అన్నారు. వారిని సెర్పు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నె బిక్షం, కాంగ్రెస్ మండల నాయకులు , ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, బీజేపీ మండల అధ్యక్షులు వినయ్ కుమార్ మాట్లాడుతూ వివో ఏల పోరాటానికి మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. సీఐటీయూ మండల కన్వీనర్ భీమ గాని గణేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు పొలగోని యాదమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు ధనమ్మ రైతు సంఘం మండల నాయకులు చనగోని వెంకన్న, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకురాలు రేణుక, నర్మదా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు పరుషరాములు, వివో ఏలు మంత్రాల మంగమ్మ కోటిరెడ్డి, వసంత, మల్లయ్య ,రుమానా, సైదులు తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తిలో...

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణ కేంద్రంలో వీవోఏలుచేస్తున్న సమ్మెకు డీవైఎఫ్ఐ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ వీవో ఏ లకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. అదేవిధంగా వీరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిట్ట సురేష్ .కూరాకుల బాలు పాల్గొన్నారు.

బీసీ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తా


నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలోని, ఎక్స్ రోడ్డు సెంటర్లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బొల్లేపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ,తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు కష్టసుఖాలను పంచుకుంటూ పేద ప్రజల,అభివృద్ధికి పాటుపడతానని,అదేవిధంగా బీసీల అభివృద్ధి కొరకు బీసీల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్క బీసీ బిడ్డ నడుం కట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి సోమన్న, విష్ణువర్ధన్,సర్దార్‌రాజన్న, ఓగోటి బద్రి,సైదులు, గణేష్ ముదిరాజ్, బొల్లేపల్లి నరేష్, మందుల చింటు, కొంపల్లి నరేష్‌గౌడ్, బాకీబాబు, తలపాకబన్నీ, ఈదులకంటి రాజశేఖర్, మందుల శ్రీరామ్, ప్రశాంత్, ప్రవీణ్, నజీర్ ,వెంకన్న, మణి, జానీ, రాంబాబు, పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య మాజీ చైర్మెన్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

మండలకేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఎంతగానో పాటుపడిన మాజీ విద్యా కమిటీ చైర్మెన్ మొక్కాల శేఖర్ ముదిరాజును సోమవారం దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ఘనంగా సన్మానించారు.మనబడి– మన ఊరు కార్యక్రమం కింద పాఠశాలకు మంజూరైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా అక్కడికి విచ్చేసి మాజీ చైర్మెన్ మొక్కాల శేఖర్ పాఠశాలకు చేసిన అభివృద్ధి, సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకటరెడ్డి, మండల విద్యాధికారి గుర్వారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండూరు ఆంజనేయులు పాల్గొన్నారు.



మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ -చండూరు

ఎనిమిది గంటల పని విధానం కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మేడే దినోత్సవం పురస్కరించుకొని గట్టుప్పల మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో సిపిఎం జెండాను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏ చట్టాలు లేని రోజుల్లో కార్మిక వర్గం పోరాడి ఎనిమిది గంటల పని విధానం కొన్ని చట్టబద్ధ సౌకర్యాలు సాధించుకుందని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉన్న చట్టాలు మార్చి కార్మిక హక్కులు కాలరాయాలను చూస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం తిరగబడాలని పిలుపునిచ్చారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే కార్మికుల నిజ వేతనాలు మాత్రం రోజురోజుకు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం భరితకించి ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరించడం ప్రజల మధ్య మతం పేరుతో భావిద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతుందని ఈ విషయాల పట్ల కార్మిక వర్గం జాగ్రత్త వివరించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, పడస బోయిన యాదగిరి, దోటి సత్తయ్య, శెట్టిగళ్ల అబ్బయ్య, నరసింహ, పార్టీ సభ్యులు, సానుభూతిపరులుతదితరులు పాల్గొన్నారు.



రిజర్వేషన్ల దోపిడీకి మాయావతి వత్తాసు

ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ

నవతెలంగాణ-మర్రిగూడ

రిజర్వేషన్ల దోపిడీకి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి వత్తాసు పలుకుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆదివారం హైదరాబాద్ సరూర్ నగర్ లో జరిగిన బీఎస్పీ తెలంగాణ భరోసా సభ లో బీఎస్పీ చీఫ్ మాయావతి ఎస్సీ వర్గీకరణ పై ఎలాంటి ప్రకటన చేయకుండా మాదిగల హృదయాలను గాయపరిచిందని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపితే బీఎస్పీ కి మద్దతు తెలుపుతామని మందకృష్ణ మాదిగ మాయావతికి లేఖ రాసిన మాయావతి మాత్రం ఎలాంటి ప్రకటన చేయకుండా రిజర్వేషన్ల దోపిడికి వత్తాసు పలికిందని మండిపడ్డారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్న బిఎస్పీ కి మాదిగలు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ,మర్రిగూడ మండల ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ, వడ్డే రంజిత్ మాదిగ, అధికార ప్రతినిధి దుబ్బ సంజీవ మాదిగ, హరికృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

టెండర్లకు ఆహ్వానం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని బాలసదనం కు అవసరమైన ఫర్నిచర్, స్టేషనరీ ఇతర పరికరాలు సరఫరా చేయుటకు ఆసక్తి గల ప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖ నందు రిజిస్టర్ అయిన వ్యాపారస్తుల నుండి టెండర్లను కోరుతున్నట్లు ఐసిడిఎస్ పిడి. కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫర్నిచర్ ఇతర పరికరాలు సరఫరాదారులే నేరుగా బాలసదనం నల్లగొండ కార్యాలయానికి సరఫరా చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. టెండర్ ప్రాసెసింగ్ ఫీజు 6వేల రూపాయలను ఈఎండి ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నల్లగొండ పేరు మీద డిడి ని అప్లోడ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. టెండర్‌ను tender. telangana. gov. in లో మాత్రమే దాఖలు చేయవలసి ఉంటుందని, ఈఎండి, ప్రాసెసింగ్ ఫీజును చెల్లించని టెండర్ ధరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు. ఈఎండి విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని పేర్కొన్నారు.



ఆధ్యాత్మికత తో ప్రశాంతత

నవతెలంగాణ- కేతపల్లి

ఆధ్యాత్మికతతో ప్రశాంతత చేకూరుతుంది అని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ సౌడమ్మ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి జడ్పిటిసి బొప్పని స్వర్ణలత ఎం పీ టి సి ఎర్రబోయిన వెంకన్న యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలకేంద్రంలో సోమవారం ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు భారత రాజ్యాంగ గ్రంథాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. తెలంగాణలోని 33 జిల్లాల కలెక్టర్లకు రాజ్యాంగ గ్రంథ పంపిణీ గురించి ఈనెల రెండవ తేదీన,విజ్ఞాపన పత్రాలను అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు వినోద్ మహరాజ్,జగన్,రాజ్,లక్ష్మణ్,బిక్షం శంకర్,శ్రీను,దేవేందర్,గిరి,గణేష్ శేకర్, రాఖీ, నరేష్, వినయ్, శివ ,సుధాకర్ ,రాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఒరిస్సా వలస కూలీలను ఇబ్బందుల పాలు చేస్తున్న ఇటుక బట్టీల నిర్వాహకులు

నవతెలంగాణ -మాడుగులపల్లి

మండల పరిధిలోని గండ్ర వాని గూడెం పరిధిలో గల ఇటు బట్టీలలో వలస కూలీలతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్న ఇటుక బట్టి యజమానులు. వలస కూలీలతో పని చేయించుకొని పనికి తగ్గ వేతనం ఇవ్వకపోవడమే కాక వారికి ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తున్న వైనం.వివరాల్లోకెళ్తే నాందేడు రత్నం అనే ఇటుక బట్టి యజమాని ఒరిస్సా నుండి వలస కూలీలను తీసుకువచ్చి వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీస సదుపాయాలు కల్పించకుండా వారికి వారానికి ఒకసారి ఇచ్చే వేతనం కూడా సరిగా ఇవ్వట్లేదు అని చెప్పి అక్కడ వలస కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సోమవారం రోజు వలస కూలీలు యజమాని నిలదీసి మా కూలి మాకు ఇవ్వకుంటే మేము మా ప్రాంతానికి వెళ్ళిపోతామని వెళ్ళిపోతూ ఉండగా మార్గమధ్యంలో వారికి అడ్డుపడి వారిపై గొడవ దిగిన యజమాని.ఒరిస్సా నుంచి వచ్చి కూలి పని చేస్తున్న ఒకతని తండ్రి చనిపోగా అతని తండ్రి దాన సంస్కారాలకు వెళ్తాను అన్న కూడా వెళ్ళనీయకుండా వారిని నిర్బంధం చేసి భోజనాలు పెట్టకుండా ఉంచారని వారి ఆవేదన.మార్గమధ్యంలో ఆపి ఇటుక బట్టి ఓనర్ వాళ్లతో గొడవ పడుతున్న సమయంలో అక్కడున్న కొంతమంది సమస్య ఏంటి అని తెలుసుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయం కు తీసుకువెళ్లి అక్కడ మాడుగులపల్లి మండల విలేకర్ల సహాయంతో వారికి భోజనం చేయించి వారికి న్యాయం చేసే వరకు ఇక్కడే ఉంటామని వారిని కాబట్టి యజమాని నిలదీయగా ఆ యజమాని అక్కడి నుంచి పరారై వెళ్లిపోయాడు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ యజమాని మాకు రూపాయలు ఇవ్వకుండా పని చేయించుకుంటూ హింసిస్తూ చాలా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నాడని మా సొంత ఊరికి వెళ్లడానికి కూడా మా దగ్గర డబ్బులు లేవని ఒకవేళ మేము పోవాల్సి వస్తే కాళ్ళు నడికైనా పోతాను కానీ అక్కడ పని చేయవలెనని సుమారు ఒక 40 నుండి 50 మంది వలస కార్మికులు వారి ఆవేదనను వ్యక్తం చేసి వారంతా తమ ప్రాంతానికి బయలుదేరి వెళ్లారు.



కొత్తపేటలో కంటివెలుగు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామపంచాయతిలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పర్యవేక్షించారు. మండలంలో కంటి వెలుగు విజయవంతంగా సాగుతున్నదన్నారు. ప్రజలు ముఖ్యంగా నిరుపేదలు కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షలను ఎంపిడిఓ చేయించుకున్నారు. ఆమె వెంట ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మొయిద్ ఉద్దీన్, ఎంపిఓ టి.వీరారెడ్డి, పంచాయతి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -నకిరేకల్



నేడు హైదరాబాదులో జరగనున్న యువ సంఘర్షణ సభకు నకిరేకల్ నుండి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. సోమవారం భారీ కాన్వాయిని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. తరలి వెళ్లిన వారిలో కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు ముద్దం విజయ్, యం.డి యూసుఫ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , వంటెపాక నక్షత్ , నకిరేకల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ మజీద్ , ధనమ్మ , వంటెపాక సతీష్ , చెరుపల్లి సైదులు , పందిరి సతీష్ ఉన్నారు.

భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతిపౌరునికి ఉచితంగా అందజేయాలి

నవతెలంగాణ-నిడమనూరు

భారత రాజ్యాంగ గ్రంథాన్ని దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందజేయాలని ధర్మసమాజ్ మండల కన్వీనర్ జిల్లా రమేశ్, పెల్లే సుకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలో ఆపార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ హెచ్.ప్రమీలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని రచించెందుకు బహుమేధావి అయినా బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి ఒక దిక్సూచిని అందించారన్నారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేశ్, ప్రతీక్, రామకృష్ణ, జాని, యాదయ్య, సైదులు, కిరణ్,మహేష్,ప్రేమ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉద్యోగ అభ్యర్థి మృతి

నవతెలంగాణ -నల్గొండ

రోడ్డు ప్రమాదంలో ఉద్యోగ అభ్యర్థి మృతి చెందిన సంఘటన నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మృతిని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కట్టంగూరు మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన బండారు నరసింహ (27) నల్లగొండలో ప్రభుత్వ ఉద్యోగం కోసం శిక్షణ పొందుతున్నాడు. ఆదివారం స్వగ్రామమైన బొల్లెపల్లికి వెళ్లి నలగొండకు తిరిగి వస్తుండగా పానగల్ ఉదయ సముద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గమనించి అటుగా వెళ్లే ప్రయాణికులు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నరసింహ సోమవారం మృతి చెందాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాడిన నర్సింహా స్వరాష్ట్రంలో ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లలో పోలీస్, ఫైర్, గ్రూప్ 2 విభాగాల్లో ఉద్యోగానికి అర్హత సాధించి ఫైనల్ పరీక్షకు సన్నద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ఆయన కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ -చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోనిశివనేనిగూడెం 1 వ వార్డులో మహాలింగేశ్వర స్వామిదేవాలయ భూమి చెరువు సికంలో దర్గాని ఎలాంటి అనుమతులు,హక్కులు లేకుండా రాత్రిపూట అక్రమంగా నిర్మించడాన్ని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిలుపుదల చేయాలని, అట్టి నిర్మాణాన్ని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ , ఇరిగేషన్ ఏఈకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహా, పట్టణ అధ్యక్షుడు కురెల్ల శ్రీను,గ్రామీణ అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ,ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహాలింగం, రామన్నపేట మండలం సహ ఇంఛార్జి చికీలం మెట్ల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న ,కోళ్ల స్వామి, నియోజకవర్గ కిసాన్ మోర్చా కన్వీనర్ జిట్టా కృష్ణ,తదితరులుపాల్గొన్నారు.

ఐసీడీఎస్ సీడీపీఓకు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

ఐసీడీఎస్ సీడీపీఓగా లావణ్యకుమారి రెగ్యులర్ అయిన సందర్భంగా మర్రిగూడ మండలం ఐసీడీఎస్ స్టాప్ సభ్యులు లావణ్యకుమారిని సోమవారం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మ శశికళ, జ్ఞానేశ్వరీ, వసంత, యశోద, అంజమ్మ ప్రమీల,సుగుణ హిమవర్ధన్, లక్ష్మయ్య, శ్రీను, ముస్తక్తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలఅభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-నాంపల్లి

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.నాంపల్లి మండలకేంద్రానికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి బస్టాండు నిర్మాణానికి నిధులు కేటాయించి సోమవారం మండలకేంద్రంలోని నాగులచెరువు వద్ద బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.ఎంతోకాలంగా మండలకేంద్రంలో బస్‌స్టేషన్ లేకపోవడంతో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వివిధ ప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికులు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు.అనంతరం బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేను నాంపల్లి సర్పంచ్ కుంభం విజయ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, గజ్జల శివారెడ్డి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత,జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలకన్వీనర్ ఏడదొడ్ల రవీందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ చైర్మెన్ దంటు జగదీశ్వర్, బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, తహసీల్దార్ అంబటి ఆంజనేయులు,ఎంపీడీఓ కె.శేశుకుమార్, నాంపల్లి ఎస్ఐ రావుల నాగరాజు, ఈదశేఖర్, నాంపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఇట్టం.వెంకట్‌రెడ్డి, శీలం జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అదేవిధంగా నాంపల్లి వ్యవసాయ మార్కెట్‌ను ఎమ్మెల్యే సందర్శించి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు.మార్కెట్‌కు వచ్చిన ప్రతి వరిధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.సీఎం కేసీఆర్ ప్రజలపక్షపాతి అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించటానికి అవసరమైన లారీలు రావడం లేదని రైతులు కోరగా వెంటనే ఉన్నతాధికారులను చరవాణి ద్వారా సంప్రదించి లారీలు పంపమని ఆదేశించారు.

పాఠశాలలో బియ్యం చోరీ

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7వ తేదీ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు స్టోర్‌రూమ్ కిటికీని తొలగించి లోపటికి ప్రవేశించి 50 కిలోల బియ్యాన్ని దొంగిలించారని ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు తెలిపారు.గతంలో కూడా స్టోర్‌రూమ్ తాళాలు పగలగొట్టి ఒకసారి క్వింటాలు,మరొకసారి 50 కిలోలు బియ్యాన్ని దొంగిలించారన్నారు.దొంగలను పట్టుకొని చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.44.20 లక్షల ఆర్అండ్‌బీ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తను పనిచేస్తున్నానని,పలు అభివృద్ధి కార్యక్రమాలతో శరవేగంగా నియోజకవర్గ అభివృద్ధి కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి,జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, ఆర్అండ్‌బీ డీఈ రాజన్‌గౌడ్, సర్పంచ్ నల్ల యాదయ్య,రైతుబంధు సమితి మండలకన్వీనర్ బచ్చు రామకృష్ణ,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరిశంకర్, దళితబంధు జిల్లా డైరెక్టర్ లపంగి నర్సింహ, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షులు రాపోలు యాదగిరి,పీఏసీఎస్ చైర్మెన్ బాలం నర్సింహ, పందుల యాదయ్యగౌడ్, పందుల రాములుగౌడ్, ఆరోగ్య, ఆర్అండ్‌బీ ఏఈ అనిత తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే బ్రిడ్జి నిర్మాణం

నవతెలంగాణ-మిర్యాలగూడ



నిబంధనల ప్రకారం బ్రిడ్జి నిర్మాణం పనులు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ తెలిపారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్‌తో కలిసివిలేకర్లతో మాట్లాడారు.పట్టణంలోని సుందర్‌నగర్,ఎరుకల కాలనీకి వెళ్లే కాలనీ మధ్య బ్రిడ్జి నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా కాలనీ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.వారి వినతుల మేరకు బ్రిడ్జి నిర్మాణానికి గతేడాది ఏప్రిల్ 18న కౌన్సిల్ ముందు ఉంచగా 25 లక్షల రూపాయలు ఆమోదం తెలిపినట్టు తెలిపారు. కౌన్సిల్ ఆమోదం మేరకు బ్రిడ్జి నిర్మాణం కోసం ఆన్లైన్లో ఈ సంవత్సరం ఫిబ్రవరి 2న టెండర్ పిలవడం జరిగిందని చెప్పారు.ఇంజనీర్ శాఖ టెక్నికల్ అనుమతితోనే పనులు చేపట్టామని తెలిపారు. గణేష్ వడ్డెర మహిళా సొసైటీ ఈ టెండర్ తగ్గించుకుందని ఆమోదం తెలిపిన రూ.25 లక్షలలో రూ.5.50 లక్షలు జీఎస్టీ ఇతర పన్నుల రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు.మిగిలిన రూ.19.50 లక్షలలో మాత్రమే బిడ్జినిర్మాణం చేపట్టాల్సిందని తెలిపారు.బిడ్జికి 90 మీటర్ల దూరంలో రోడ్డు వేయాల్సి ఉంటుందని,20 ఎంఎం ఐరన్‌రాడ్లతో బీములు పిల్లర్లు,స్లాబ్ వేయాలని, కల్వర్టు సైడ్ వాల్సు ర్యాంపు నిర్మించాల్సి ఉంటుందని తెలిపారు.నిర్మాణం పూర్తయ్యాక క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పరీక్షించి నిధులు మిగిలినట్లయితే అక్కడే ఇతర పనులకు ఉపయోగిస్తామని తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తామన్నారు.ప్రజల అవసరాల దృశ్య రాకపోకలు సాగించేందుకు అణువుగా ఉండేందుకు కాలనీ ప్రజల కోరిక మేరకు బ్రిడ్జి నిర్మిస్తున్నామని ఇందులో ఎలాంటి అవకతవకలు జరగలేదని తెలిపారు.వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.ఈ సమావేశంలో డీఈ సాయిలక్ష్మి, ఏఈలు సాల్మన్ హసీంబాబా తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలివ్వాలని వినతి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలకేంద్రంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కంచర్లభూపాల్‌రెడ్డికి తమకు ఇండ్ల స్థలాలివ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో వల్లపుదాసు రమేష్, షేక్‌రసూల్, నాగరాజు, రవి, సైదులు,రామ్మూర్తి,రాంబాబు, శ్రీను,చక్రపాణి,సతీష్,సైదులు,రాజు ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ జానీ కోరారు. సోమవారం పట్టణంలోని 43 వ వార్డు సీతారాంపురంలో నవజీవన్ స్కూల్లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో వార్డు ప్రజలు అలీఖాన్, డాక్టర్ వైష్ణవి కృష్ణ, పీహెచ్ఎన్ శారద, ఏఎన్ఎంలు శోభారాణి,ఉమారాణి ఆప్తాలమిక్ మహమ్మద్ జాఫర్, ఆశావర్కర్లు వసంత, ఆర్పీలు దీపిక, తదితరులు పాల్గొన్నారు.

యూత్ సంఘర్షణ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీముఖ్య అతిథిగా హైదరాబాద్లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే యువ సంఘర్షణ సభకు కాంగ్రెస్ మండలనాయకులు సోమవారం తరలివెళ్లారు.తరలిని వారిలో మండల అధ్యక్షులు రమావత్ కృష్ణానాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,జరుపుల శౌరినాయక్, బూడిదకొండల్, శ్రీరాములు, రాజునాయక్,మేరావత్ బిచ్యాలు,సపావత్ బద్రినాయక్, ఉపసర్పంచ్ ముని,లతీఫ్, బాలు, మోతి,బూడిద పాండురంగా,శ్రీనివాస్‌గౌడ్, తారాసింగ్,దేవుసింగ్, నాగరాజు, మోతిలాల్, బాల,మంగ్తా, తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కాంగ్రెస్ యువగర్జనకు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.తరలిన వారిలో మండల అధ్యక్షులు రమావత్ బాలునాయక్, గ్రామఅధ్యక్షులు గోపగాని హనుమంతు, కాంగ్రెస్ యువజన నాయకులు బండి నాగేశ్వర్‌రావు, అన్నెబోయిన మల్లికార్జున్, చిరంజీవి, రామాంజి, రామ్మూర్తి, సతీష్‌రెడ్డి ఉన్నారు.

మిర్యాలగూడ: హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియం నందు ప్రియాంకగాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న యువ సంఘర్షణ సభకు కాంగ్రెస్ మిర్యాలగూడ నాయకులు కార్లలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.ర్యాలీని బత్తుల లక్ష్మారెడ్డి జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, వేములపల్లి ఎంపీపీ కృపయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, సర్పంచులు కిరణ్,అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్, వైస్ ప్రెసిడెంట్ సిద్దునాయక్ పాల్గొన్నారు.

పంచాయతీకార్యదర్శులు పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ -నల్లగొండ

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిప్పర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె 11వ రోజు కొనసాగింది. సమ్మె శిబిరానికి హాజరై వారు మద్దతు ప్రకటించి మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్ బిమాగాని గణేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మన్నెం బిక్షం,రైతు సంఘం మండల నాయకులు చనగోని వెంకన్న,పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధ,భవిత, రేణుక నర్మదా, మంగమ్మ,కోటిరెడ్డి,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రభుత్వ బడులలో విప్లవాత్మక మార్పులు

నవతెలంగాణ-చింతపల్లి

మన ఊరు- మన బడి పథకంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో రూ.95లక్షలతో రెండు ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి మొదటి విడతలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి,ఎంపీపీ కొండూరు భవాని పవన్,స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,ఎంపీటీసీలు ఎల్లంకి వరలక్ష్మి అశోక్,సదానందం,కుంభం శ్వేతాశ్రీశైలంగౌడ్,బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,చింతపల్లి ,బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్‌నాయక్,మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, బీఆర్‌ఎస్ నాయకులు మాస భాస్కర్, కొండూరు శ్రీనివాస్, కాయితి బచ్చిరెడ్డి, బాదేపల్లి నిరంజన్,ఎండి.ఖాలేద్,ఉలుపాల పురుషోత్తంరెడ్డి,కాయితి బచ్చిరెడ్డి,సిమర్ల శ్రీనుయాదవ్,నల్ల శంకర్,ఎలిశెట్టి గోవింద్,డి.రాములు,ఎంపీడీఓ రాజు,ఎంఇఓ, గురువారావు, ప్రధానోపాధ్యాయులు కొండూరు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు బహిరంగపర్చాలి


నవతెలంగాణ-నాంపల్లి

దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లను బహిరంగపర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు సోమవారం నాంపల్లి మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాంపల్లి మండలఅధ్యక్షులు బుషిపాక శాంతికుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణలో అవినీతిలేని పాలనను అందిస్తామని, కన్నా కొడుకు తప్పు చేసినా సహించేది లేదని మాట్లాడిన కేసీఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు దళితబంధు లబ్ధిదారుల నుండి రూ.2 నుండి రూ.3 లక్షలలంచం తీసుకుంటుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.అవినీతి ఎమ్మెల్యేల చిట్టా ఉందని మాట్లాడుతున్న కేసీఆర్ ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకోకుండా కేవలం హెచ్చరిక చేసి వదిలేయడమంటే వారి అవినీతిని స్వయంగా ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందన్నారు.దళితబంధులో ఎమ్మెల్యేల జోక్యాన్ని తగ్గించి దళితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్యార కిరణ్‌మాదిగ, చిర్ర కృష్ణమాదిగ, అన్నెపాక హరీష్‌మాదిగ, బుషిపాక వెంకటయ్యమాదిగ,జోగుయాదయ్యమాదిగ,బుడిగపాక సైదులు మాదిగ, గిరిబాబు మాదిగ, బుషిపాక సూరిమాదిగ, గాదెపాక సంజీవ్‌మాదిగ, జోగునిరంజన్‌మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలకేంద్రంలోని రైతువేదికలో వివిధ గ్రామాలకు చెందిన 75 మంది లబ్దిదారులకు రూ.75,08,700 ల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే నోముల భగత్ సోమవారం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ఆడపిల్ల పెండ్లిండ్లు భారం కావొద్దని పేద ఆడబిడ్డల కోసం కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు, తహసీల్దార్ పాండునాయక్, మండలఅధ్యక్షులు పిడిగం నాగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, దేవస్థానం చైర్మెన్ వెంకట్‌రెడ్డి, గ్రామ రైతు అధ్యక్షులు కోటిరెడ్డి, యూత్ అధ్యక్షులు జాతవత్ రమేష్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మి



మ్మ,సర్పంచ్లు పాపిరెడ్డి,జాతవత్ స్వామి నాయక్,మొగలయ్య తదితరులు పాల్గొన్నారు.